Regd No. N. 45 / M. 3813

1026౪

వెల ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬ ★ హైద్రాబాదు, దక్కన్. శా. శ. ౧౮౬౩ వృషసం॥ర భాద్రపద బ॥ ౨ (3-౧౨-౧౩౫౦ ఫ.) సోమవారము. ★ సంచిక ౩౬

రష్యా తిరిగి ౨౨ గ్రామాలు రాబట్టుకొనుట

బ్రిటనుతో పోరాడుటకై ఫ్రాన్సుపై జర్మనీ ఒత్తిడి

పసిఫిక్ ప్రాంతంలో ఆలోచనకై రూజ్వెల్టుకు జపాను ప్రధాని ఆహ్వానము

రష్యా, జర్మనీలయుద్ధము

ఆగస్టు ౨౯వ తేదినుండి సెప్టెంబరు ౩వ తేదివరకు రష్యా జర్మనుల పోరాటములు ఉత్తర రంగము నుండి దక్షిణరంగము కొనవరకు అన్నిరంగములలో ను తీవ్రముగా జరిగినట్లు రష్యావారి ప్రకటనలలో ఉన్నది. రష్యాసేనలు మధ్యరంగములో గోమెల్ ప్రాంతమందు పూర్వము జర్మనులకు వదలిపెట్టి పోవలసివచ్చిన ప్రదేశములను తిరిగి రాబట్టుకొనుటకు పోరాడిరి. ఇట్టి పోరాటములు ఉత్తరమున ఇల్మెన్ సరస్సు సమీపమునను, దక్షిణమున నీపర్ నదిపైన ప్రదేశములందునుకూడ రష్యాసేనలచే సాగించబడినవి. వీటి ఫలితము ౨౨ గ్రామాలను తిరిగిపట్టుకొంటిమని రష్యావారు ప్రకటించినారు. కాని ఆ గ్రామాలు ఏ స్థలములవి ఎక్కడనున్నవో రష్యావారు తెల్పుటలేదు. కాని జర్మనులను బట్టి సెప్టెంబరు ౩వ తేదివాటికిగాను ఆగస్టు ౩౧వ తేదిన ఉన్న చోటనుండి ౩౦ మైళ్ళ వెనుకకు తరిమి వేసితిమనుచున్నారు. పోరాటములలో అనేకమైన నష్టములను మిన్నంటిన ముట్టడులను, వాళ్ళను జేసితిమనికూడ చెప్పుచున్నారు. జర్మనులు తమయొక్క సామగ్రినివదలిపెట్టి పారిపోయిరట. ఆ గ్రామములలో రష్యనులు పోయి ఆ గ్రామములలో ప్రవేశించి జర్మనులచే నిర్బంధములో నుంచబడిన తమవారల నవిడుదలచేసుకొనిరి.

లెనిన్‌గ్రాడ్ ప్రాంతములోను, కారీలియా ప్రాంతములోను రష్యావారి గెరిల్లాలు జర్మను సేనలు ఫిన్నిష్ సేనలు ఆక్రమించిన ప్రదేశాలలో జాటీవాటి జననష్టములు కలిగించుచు ఇబ్బంది పెట్టుచున్నారని రష్యనులు ప్రకటించుచున్నారు.

నీపరునది దాటుటకు జర్మను సేనలు సంతోషకరముగా చేసిన ప్రయత్నములను రష్యావారు జర్మనులకు గొప్పనష్టములతో భగ్నము చేసినారు.

స్మోలెన్స్కు ప్రాంతములో ఒక జర్మను రెజిమెంటును, మరియొకచోట ఇంకొక రెజిమెంటును ప్రక్కలనుండి నరికినట్లుగా కొట్టితిమని రష్యనులు సెప్టెంబరు ౨ ౩వ తేదులలో ప్రకటించినారు.

ఈసారి జర్మనులుకూడ క్రొత్తగా ఏ పట్టణము ఆనగాని పట్టుకొంటిమని చెప్పక అన్నిరంగములలో యుద్ధక్రియలు తమకు అనుకూలముగా సాగుచున్నవని మాత్రమే ప్రకటించినారు. రుమేనియనులు, ఫిన్నిషువారు తాము చేయుచున్న దాడులతో వార్తలను ప్రకటించినారు. సెప్టెంబరు ౧వ తేదినుండి ఒడెస్సా చుట్టును రుమేనియా సేనలు ముట్టడి చేయుచున్నవట. ఒడెస్సా తూర్పున ఉండిన నీటిసప్లయి స్థానమును ఆక్రమించినట్లు సెప్టెంబరు ౨వ తేదిన జర్మనువార్తలు వచ్చినవి. ఎస్తోనియాలో పడమటి సముద్రతీరమందు హాప్సల్ అను పట్టణము జర్మనులచే ఆక్రమించబడెనని సెప్టెంబరు ౧వ తేది వాటి జర్మను ప్రకటనలో గలదు. ఫిన్నిషు సైన్యములు లెనిన్‌గ్రాడ్ దూరమునందు వకో (?) అను పట్టణమును, పట్టుకొని, ఆపట్టణమునకు సరిగా తూర్పునందు పైపాలి పట్టణమునకు చేరినట్లు జర్మను ప్రకటనలో గలదు. నోవ్గొరాడ్ పట్టణమునకు ఉత్తరమున జర్మను సేనలు ముట్టడి చేయుచున్నవట.

మొత్తముమీద స్థితి ఏమి? జర్మనులు మధ్యరంగమందు గోమెల్ కు తూర్పునందు గొప్పపరిశ్రమ అస్థానగు బ్రియాన్స్కు పట్టణమునకు చొచ్చుకొనిపోవుటకై చేసినప్రయత్నము ఏమాత్రము సఫలమైనట్లు కానరాదు. జర్మనులు ఎంతవరకు పట్టుకొన్న ప్రదేశములు లెనిన్గ్రాడునుండి మాస్కోకుపోవు రైలుబాటను తప్పించితీరవలె నేయున్నవని అనగా జర్మనులు ఆరైలుమార్గమును భేదించితిరని విమర్శకులు తెల్పుచున్నారు. లెనిన్గ్రాడు ప్రాంతములో వర్షములవల్ల యుద్ధక్రియలకు కొంత ఆటంకము ఏర్పడినట్లు జర్మనులే ఒప్పుకొనుచున్నారు.

ఇంతవరకు రష్యనులనుండి ఒకటిన్నరకోటి జనులుగల స్మోలెన్స్కు, మిన్స్కు, గోమెల్ ప్రముఖ పట్టణములు జర్మనులవశమైనవి నిజమే కాని వాటిలో ఏదిగాని రెండులక్షల జనసంఖ్యగల నికొలేవ్ పెట్రోజవోడ్స్కు వంటి పారిశ్రామిక ప్రాముఖ్యము గలదికాదు. యూరల్సు ప్రాంతమందు రష్యావారికి ఎక్కువమహా పరిశ్రమలు అనేకములున్నవి—యుక్రెయినులో రష్యావారి పొలాలు జర్మనుల వశమైనను, రష్యావారు అక్కడి వ్యవసాయ పరికరములను పాడుచేసివచ్చినందువల్ల, ఆపొలాలతో జర్మనులకెక్కువ ప్రయోజనము ఉండదట.

ఇప్పుడు రష్యావారు అపారమైన సేనలను స్మోలెన్స్కు, మాస్కో, కీవు, లెనిన్గ్రాడు ప్రాంతములలో చేర్చియున్నారు. ఆప్రాంతము లయందు ఇకముందు గొప్పపోరాటము జరుగగలదనిపించుచున్నది.

ఇక ఉభయపక్షాలవారికిని కలిగిననష్టాలవిషయములో రష్యనులు చేసినప్రకటనలోని ఒకవార్త ఏమనగా జర్మనులకు "స్మోలెన్స్కు" యుద్ధములో చాలగొప్పనష్టములు సంభవించినందువల్ల జర్మనులు ఫ్రాన్సు, బెల్జియము, హాలెండు మున్నగు ఆక్రాంత రాజ్యములలోనుంచిన దళములను రష్యాయుద్ధరంగానికి పిలిపించుచున్నారట రష్యాలో రిబెంట్రాపు ఒకజర్మను ఖాదీచెప్పినట్లు దీనితో అంతయులో రష్యా నాశమౌచున్నట్లు అగస్టు ౨౦వ తేది చెప్పినమాటను గోబ్బెల్సు, గారింగు చెప్పిరి, "రష్యాప్రజలకు సేనలు కొన్ని ప్రదేశములవాటి నష్టమైనవి ఇకముందు వస్తువుకొనవచ్చును. కొన్ని బలహీనతలు రష్యావారు తిరుగుట ఆర్థబలమును, రాజకీయబలము ఏకమొత్తముగా లేదు" యుద్ధముకుసాధ్యమైనదని తెయ్యవలెనని సూర్యుని ప్రకరష్యావారికి తెలియును."

ఫిన్లాండు ఇప్పుడు మాస్కోతో చేసిన యుద్ధపు సంతృప్తికరములగు ఫలితములకు సగమంటున ఫిన్లాండువారలు రష్యాతో శీఘ్రసంధిచేసికొనదలచు చున్నారని కొన్ని విదేశపత్రికలలో ప్రకటితము లైనసందేశములు కేవలముఅసత్యములని ఇప్పుడు జర్మన్ న్యూస్ ఏజన్సీవారు ఫిన్లాండు అధికారుల అనుమతితో ప్రకటించినట్లు వార్త వచ్చినది.

బ్రిటనుతో పోరాడుటకై ఫ్రాన్సుపై ఒత్తిడి

విషీలోని ఫ్రెంచిప్రభుత్వమువారిపుడు జర్మనీతో స్థిరమైనసంధి చేసుకొనుటకై యత్నించుచున్నారు. కాని జర్మనులవైఖరిమాచగా ఫ్రెంచివారు ఇంగ్లీషువారినవమానముగా బ్రిటీషువారితో నౌకాయుద్ధముజరిపి బ్రిటనును ఓడించుటకు ప్రాతకొనవలయునట. యుద్ధమింకను ముగియక మునుపటనే—ఈకారణములచే ఇప్పుడు స్థిరమైన సంధి ప్రశంస ఎట్లుపొసగునని ఆక్షేపణచేయుచున్నారు. అయినను పారిసులో ఫ్రెంచిప్రభుత్వపు రాయబారియిచ్చిన మనవిపత్రమును అక్కడి జర్మనురాయబారి హిట్లరుకు ఇచ్చెనని తీసికొనివెళ్ళినట్లు సెప్టెంబరు ౨వ తేదివాటి వార్తలోగలదు.

తుర్కీ పరిహద్దులలో జర్మను సేనలు

జర్మనులు తుర్కీపై దండెత్తగలరనిమాత్రము వదంతులు ఎక్కువగనున్నవి కాని ఎప్పుడో ఏమో జర్మనీవారివి, బల్గేరియావారివి, ఇటలీవారివి కలిసి ౧౮ డివిజనులసేన తుర్కీ పరిహద్దునందుంచబడుటయేగాక, మరి౨ డివిజనుల జర్మను సేన బల్గేరియా పరిహద్దులో నుంచబడియున్నదని ఒక రనుచున్నారు. ఈసేన తుర్కీతో పోరాడుటకు చాలదట—మరిపూర్తిగా డార్డనెల్సుమీదికిపోవుటకు వీలగునట్లు ఇటాలీయనసేన పూర్వపుగ్రీకు ఈజియను దీవిలలో నుంచబడియున్నది.

ఆఫ్రికాకు అమెరికా వైమానికులు

జర్మనులు ఆఫ్రికాలో ఫ్రెంచివారివద్ద దాకారు మున్నగు కీలక స్థానములను ఆక్రమించుకొనెదరేమో యనుభయముతో అట్టివిజయముగకుండ ఎదుర్కొనుటకు ఉపయోగించుమని అమెరికా సేనలోని వైమానికులను ఆఫ్రికాకు క్రొత్తగా నడుపబడుచున్న విమానాలసర్వీసులో వైమానికులుగా చేయుటకు అనుజ్ఞనిచ్చుచున్నారని తెలియుచున్నది. ఈవిమానాలతో బ్రిటీషువారికి కావలసినసహాయము కూడ చేర్చవచ్చును.

ఫ్రాన్సులో కమ్యూనిస్టుల అలరులు

ఫ్రాన్సులో ఇటీవల కమ్యూనిస్టుల అల్లరులు ఎక్కువైనట్లున్నది—ఫ్రాన్సులోని ఆహారపదార్థము లను జర్మనులు తమసేనలకై తీసికొనిపోవుచున్నారు—అందువల్ల ఫ్రాన్సుజనులకు ఆహారపదార్థము లను జర్మనులు తమసేనలకై తీసికొనిపోవుచున్నారు. అందువల్ల ఫ్రాన్సుజనులకు ఆహారపదార్థములు చాలక—ఇట్టి పరిస్థితిలో ఫ్రాన్సు వంటి రాజకీయ విజ్ఞానవ్యాప్తిగల దేశంలో కమ్యూనిస్టుల అల్లరులువచ్చినను ఆశ్చర్యపడవలసిన పనిలేదు. ఈ అల్లరులు జర్మనుప్రతికూలచర్యలుగా ఎయటికి కనబడి వెల్లడియగుచున్నవి. అగస్టు ౨౭వ తేదిన మార్సెలీస్ పట్టణమువద్ద గనులపనులు చేయువారలుపోవుచుండిన ఒకరైలుబండి పట్టాలుతప్పునట్లుచేయబడినది—ఆగస్టు ౨౭వ తేదిన వర్సైలీసులో ఫ్రెంచివారి యుద్ధ రంగానికి జర్మనులకై పోరాడుటకై ప్రయాణమైనసందర్భమున జరిగిన ఉత్సవములో పూర్వపు ఫ్రాన్సు ప్రధాని లవల్ గారు ముఖ్యులు. ఈ సందర్భమున కాల్పులు జరిగెను. దోషి అని అనుమానమున్న వారిని వెంటనే అరెస్టు చేసిరి. లవల్ గారికిపుడు నెమ్మదిగా నున్నది—కమ్యూనిస్టు... ఫ్రెంచి ప్రభుత్వము జర్మనులసహాయమున్నదని... దర్శనములో ౧౨ ఆగస్టు ౨౭వ తేదిరకు తెక్కువపవచ్చినవి— రైలుమార్గములపైన నేఎక్కువగా ఇట్టిదోషములు జరుగుచున్నవని ఫ్రెంచి ప్రభుత్వపు దేశీయాంగశాఖవారు ౩౦వ ఆగస్టు ౨౦వ తేదిన ప్రకటించిరి ఈ అల్లరులు నాజీలువారిచే ప్రేరేపింపబడినవని నాజీవిరోధులు చెప్పుచున్నారు— ఇట్టి అల్లరులు చేయువారలకిక మీదట మరణదండనయే విధించబడునని ప్రకటించినారు ఫ్రెంచికార్మికులు జర్మనులకై కావలసిన సరుకులను తాము ఉత్పత్తిచేయరాదని అల్లరి చేయుచున్నారు—డీగాల్ పక్షమువారి కరపత్రములు ఫ్రెంచిజనులలో వ్యాపిపజేయుటకై కొన్నికరపత్రాలనుపంచిన ౫౦ఏండ్ల స్త్రీ ఒకతెకు ౧౬ ఏండ్లకారాగారశిక్ష విధించబడినది—ఆగస్టు ౨౯వ తేదిన ౧౦౦౦మందికమ్యూనిస్టులు పాంప్సెలీసులో అరెస్టుచేయబడిరి— అగస్టు ౩౦వ తేదిన ౧౦మంది మరణదండన విధించబడిరి.

ఈఅల్లరులను తగ్గించుటకు పాయములను గూర్చి పారిసులోని ఫ్రెంచిఅధికారులతో మాట్లాడుటకై విషీనుండి ప్రభుత్వప్రతినిధులుగా నలుగురు పారిసుకు అగస్టు ౨౯వ తేదిన చేరినారు—విషీలో పెతెయినుగారిప్రభుత్వము ఆగస్టు ౨౯వ తేదిన సమావేశమై ఈవిషయమును గూర్చి ఆలోచించి యుండెను—

పారిసులో ఆగస్టు ౨౧వ తేదిన ఒక నావికుడైన యొకనిపై ఎవరో చంపగా జర్మను అధికారులు తామాక్రమించియున్న ఫ్రెంచి ప్రదేశములో అరెస్టుచేయబడియున్న ఫ్రెంచివారిని వదలివేయమని యు, మరియొకపారి ఇట్టివార్త జరిగినచో, దానికి తగినంతమంది ఆ ఫ్రెంచినిర్బంధితులను ఉపాయముల తో కాల్చివేయగలమనియు మనునాడు హెచ్చరిక చేసినారు.

జర్మనులు ఆక్రమించియున్న నార్వే, బెల్జియములలోకూడ ఇదేవిధముగ అల్లరులున్నట్లు అందరమూలంగా వార్తలువ్యాపించుచున్నవి—

హంగరీ, బల్గేరియాలలో కూడ కమ్యూనిస్టుల అల్లరులు

హంగరియు, బల్గేరియాలుకూడ జర్మనీపక్షము గ చేరినట్టివి— ఈ రాజ్యములలోకూడ కమ్యూనిస్టులఅల్లరులు ఫ్రాన్సులోవలెనే జరుగుచున్నవి— హంగరీప్రధాననగరమగు బుడాపెస్టులోదంతాధికారులు హంగరీరైలుబాటలకు ఉపద్రవము కలిగించిరను నేరముపై ౬ మందులకొని ౧౬ ఏండ్ల కయ్యున్నగల అనేకులరను సెప్టెంబరు ౨వ తేదిన శిక్షించిరి.

బల్గేరియా పార్లమెంటులో సెప్టెంబరు ౨వ తేదిన కమ్యూనిస్టులఅల్లరులను కఠినకఠినతలతో దండించుటకు అధికారమొసగునట్టిశాసనము ప్రవేశ పెట్టబడినది—కమ్యూనిస్టులు రష్యాలో కమ్యూనిస్టు పార్టీవారివల్ల డబ్బుపొందుచు అల్లరులు చేయుచున్నారని అచిత్తుశాసనము ప్రవేశపెట్టిన దేశీయాంగశాఖమంత్రిగారు చెప్పిరి.

పోలెండులో ఒకచోట రైలుపనివారలందరు సమ్మెకట్టుటయు ఈకమ్యూనిస్టుచర్యలలో చేరినదే.

జర్మనీవారి క్రింద నేయున్న పోలెండులో జర్మను అధికారులను ధిక్కరించుటచే ౨౫ ఏండ్ల స్త్రీతో కలిసి అరుగురు పోలులు ౩ నెలలు మొదలుకొని రెండేండ్లవరకు జైలుశిక్ష విధించబడిరి

కార్మిక దినోత్సవమందు రూజ్వెల్టుగారి ప్రబోధము

అమెరికాలో సెప్టెంబరు ౧వ తేదివారు కార్మికదినోత్సవమున్నారు ఒకటిజరిగినది. ఆ సందర్భమున అమెరికాసంయుక్తరాజ్య అధ్యక్షులగు రూజ్వెల్టుగారు రేడియోలో ఒకప్రబోధముచేసిరి. కార్మికదినమునగా కార్మికులహక్కులను నిల్పుకొనుటకై చేయుప్రయత్నము స్మరించెడిదినమని వ్యాఖ్యానించినారు హిట్లరుప్రయత్నమువల్ల అమెరికాప్రజలహక్కులన్నియు ఊడ్చుకొనిపోగలవని భయముకలుగుచున్నది. కార్మికులహక్కులమాత్రమే మనుగడవరించకుండిరి మరియు అమెరికాలో కార్మికుల ప్రయత్నమువల్ల కార్మికులకు మంచి గౌరవస్థితి చేకూరినది ప్రజాస్వామికవ్యవస్థ నిలచియుండుటపైననే ఆధారము— ఈవ్యవస్థకు హిట్లరువల్ల పెద్దఉపద్రవము వచ్చియున్నది— ఈ సంగతిని అమెరికా జాతీయము లగు కార్మికులే బాగుగా గ్రహించియున్నారని చర్చిలుగారనిరి— కాబట్టి అమెరికా జాతిప్రత్యేకించి సోవియెటు రష్యాను, చీనాను ఎల్లజాతులను, వాటికాధారమైన ప్రజాస్వామికవ్యవస్థను నిలుపుకొనుటకై హిట్లరు నెదిరించి పోరాడుచున్న దేశములకు సహాయముగా పంపుటకవసరములగు యుద్ధపరికర సామగ్రులను తయారుచేయుచున్నదని రూజ్వెల్టుగారు చెప్పిరి— అందువల్ల యీ యుద్ధములో ప్రజాస్వామికపక్షమునకు గెలుపుకలుగుటకు చేయవలసినపని ఎక్కువగా కార్మికులపైననే యున్నదనిరి.

హిట్లరు ప్రకోపగతి అటుకపొసచబడినదిగదా, ఇప్పుడింకను తప్పిపోయినది అని ఆక్షేపించువారలకు రూజ్వెల్టుగారిట్లు చెప్పిరి "హిట్లరుఅపజయపడినాడని తలచువారలు చాలఉపద్రవకరమైన భ్రమలో నున్నారని నేను హెచ్చరించుచున్నాను—ఏ యుద్ధములో గాని, శత్రువు మొట్టమొదటికి వెర్రి తీవ్రత తిక్కపవేగముతో ముందుకుపోవుచున్నాడనిపించుచున్నపుడు ప్రపంచమునంతయు ఆతడు జయించకుండ చేయవలెనననియు, దుష్టుంతో సమాధానపడిరైనను సంధిచేసుకొనవలెనను మాటలు మరిఒకసారి వినపడకుండ చేయవలెనని ను, ఆదేశమునమున అశక్తుడవుపై రెండింతలపోటు చేయవలెను"

థాయిలాండుపై ఒత్తిడి

జపానువారి టోకియో నగరమందలి రేడియోలో థాయిలాండును బెదరింపులు చేయుచున్నది—థాయిలాండు మలయాల మధ్యసరిహద్దువద్ద బ్రిటీషువారు సేనలనుచేర్చుచుండగా థాయిలాండువారు ఆక్షేపణఏమియును చేయకుండుటయేగాక తమదేశానికిని ఇండోచైనాకును మధ్యనరిహద్దున బాటంబాంగ్ అనుచోట సేనలను మరి మూడునెలలకాలము ఉంచదలచియున్నారని యు ఈవైఖరినిబట్టి జపాను థాయిలాండుల సంబంధముచెడి థాయిలాండుకు దుర్గతి పట్టగలదనియు టోకియోరేడియో బెదరింపబడినది. ఇంకొకఒత్తిడిఏమనగా జపానువారు ఇది

౨ వ పేజి చూడుడు

ముఖ్యప్రకటన

నల్లగొండజిల్లా జనగామ తాలూకా మదూరు ఖుర్దుగ్రామవాసులును వీరారెడ్డి అనంతరెడ్డిగారి కుమారులును మా పెద్దఅన్నగారును అగు శ్రీయుత లక్ష్మారెడ్డి దేశముఖుగారు మాకుటుంబమునకు ముంతజింగా యున్నారు- మాది సమిష్టికుటుంబము. మా స్థిరచరాస్తులు మదూరు ఖుర్దు మరియు బంజరునందు అధికముగాయున్నవి. కొంతకాలమునుండి పై చెప్పిన మా పెద్దఅన్నగారికి దుదుద్దేశములు గలిగినందున వారు మా సమిష్టి కుటుంబముయొక్క స్థిరచరాస్తులను మాకు తెలియకుండా మా అధికారములేనిదే అనవసరముగా అమ్మకము, ముంతఖాలు లేక రహీను పెట్టుటకై ప్రయత్నము చేయుచున్నట్లు అనుమానముగాయున్నది. ఈవిధముగా మాకు నష్టము కలుగచేయవలెనని వారు ప్రయత్నించుచున్నారు- ఇంతేగాక వారు మమ్ములను నష్టపెట్టే ఉద్దేశముతో అనవసరముగాయితరులనుండి కొన్ని అప్పులు తెచ్చియున్నారు. యింకను తేనున్నారు. గనుక [illegible] లముగా అందరకు తెలియచేయునది ఏమనగా, మా అనుజ్ఞలేని [illegible] చెప్పిన లక్ష్మారెడ్డిగారినుండి మా సమిష్టి స్థిరచరాస్తులవిక్రయము, లేక ఇతరవిధముల యిచ్చిపుచ్చుకొను వ్యవహారములుచేయ గూడదు. మరియు వారికి మాకుటుంబముయొక్క ముంతజిం అధికారముపై అప్పులు వగయిరాఇవ్వకూడదు. ఈ ప్రకటనదినమునుండివారు మాకుటుంబమునకు ముంతజింగా యుండనేరరు-యిందుకు వ్యతిరేకముగా ఎవరైన వ్యవహారములు జరిపినయడల వాటికిమేము బాధ్యులము కాజాలము. పైగా అట్టి వ్యవహారముల వలన మాకుకలుగు కష్టనష్టములకు బాధ్యులై యుండగలరు-

మకాం మదూరు ఖుర్ద్, తా॥ జనగాం, జిల్లా నల్లగొండ, తేది ౩-౧౨-౧౩౫౦ ఫ.

ఇట్లు, వీరారెడ్డి అన్నదరసింహారెడ్డి. సీతారాంరెడ్డి, దేశముఖులు, వల్లు అనంతరెడ్డిగారు.

"వర్ణాంతర వివాహాలు"

(నందిగామ దత్తాత్రేయ రావు గారు.)

"యుగపతి" గోలకొండపత్రికయందొకవ్యాసము వ్రాసినారు. వీరువాద్రగస్తమైన ముఖ్యవిషయమునందుమాత్రమే వ్రాయక, అన్యవిషయప్రసక్తి తెచ్చు-వగాహించియున్నారు. ప్రాస్తావికము వ్యవిషయము "లాల్ హాల్ తోడర్ మండలి శాస్త్రదర్శిగారుచూపిన పౌరాణికనిదర్శనములు వాస్తవములాకావా! అనుసరణీయములా కావా?" అనునదిగాయున్నది. నేను కావని పూర్వవ్యాసములో సప్రమాణముగ నిరూపించినాను. వానిఖండనచేయదలచిన యుగపతిగారుగాని, తదితరులుగాని విషయాంతరములోనికి పోనిదగ్గుక ముఖముచూట ప్రమాణసహితముగ వ్రాయగలరు. నా వ్యాసములోని "చాలా" అనుపదమునకు యుగపతిగారుతీసినఅర్థము చాల పరుషముగనున్నది— ధర్మవిరుద్ధమైన వర్ణాంతరవివాహాలు పూర్వములో కొద్దిగాయుండుటవాస్తవమేగనుక, యిప్పుడుగూడ "చాలా"వరకు లోకధర్మబాహ్యులైనవారు కొద్దిగా నిరర్థకంతరముగ చేసుకోవచ్చును.

[illegible]

రామానుజాచార్యులవారు ఆంధ్రులా?

త్రయ్యంతసిద్ధాంత విశిష్టాద్వైత ప్రవర్తకులగు భగవద్రామానుజ యతిసార్వభౌములు ఆంధ్రులనియు అందుచేతనే ద్రావిడప్రబంధములు సాధించలేదనియు కొన్ని అసంగతములగుమాటలు గోలకొండపత్రికయందు ప్రకటించినందున యీక్రింద వానితోవివరీతిగా నుత్తర మిచ్చుచున్నాను.

శ్రీమద్రామానుజమునిమునిసార్వభౌములు శ్రీరంగమందున్నను ద్రావిడులు కానందువలనే ఒక (పాశురం) పద్యమైనను అరవములో సాధించలేదని వ్రాసినారు—ఇది చాలా చిత్రముగానున్నది, తల్లిసమస్తభాషలకు దైవతభాష యగుటచే సంస్కృతమున గద్యత్రయాదులు రచించినంతమాత్రమునచే శ్రీవారిద్రావిడత్వమునకు హానికలుగదు—వీరిపరమాచార్యులగు శ్రీయామునమునులు ఆళవందారులుకూడా ద్రావిడప్రబంధములు రచించలేదు—శుద్ధసంస్కృతభాషచే స్తోత్రములాదియగు గ్రంథములు రచించినారు—వా ...నన్ను ద్రావిడులుకారా? ఇక ...

[illegible]



అనావృష్టిబాధలు

అనావృష్టి బాధలను గూర్చిమాకింకను లేఖలు వచ్చుచునే యున్నవి.

జనగామతాలూకాలోని అకునూరులో పశువులకు మేత లేదు అన్నములేక కొందరుమరణించినారు, చేనులుఎండుటవలన సాహుకారులు ఋణమిచ్చుటలేదు.

అంబరాబాదుతాలూకాలో కూడ వర్షాభావమున పైరులు చెడినవి: పశువులకు అడవులలో మేతసంపాదించుకొందమన్న అడవిఉద్యోగులవల్ల దిక్కులేకున్నది, ఇదేసమయములో పశురోగములు కూడకలుగుచున్నవి; కావున ఈసంగతులను తెలిపినవిలేఖరి ప్రభుత్వము పంచరాయిమాఫీ చేయవలెననియు, ఈసంవత్సరమునకు కాస్తుకాని భూములకు భూమిశిస్తు పూర్తిగ మాఫీచేయించవలెనని యుకోరినాడు.

వనపర్తి సంస్థానములో కేశంపేటతాలూకాలో కుప్పిగండ్ల, పెద్దాపురంచుట్టుపట్టుల గ్రామాలలో భూములలో వేసినవిత్తనము నష్టమైనదట, పశువులుచావసిద్ధమైనవట సాహుకారులు ఎవరికి ఋణ మిచ్చుటలేదు, వేరేఊళ్లకు పంపించుచున్నారు.

నల్లగొండజిల్లాలో మిర్యాలగూడెం తాలూకాలో ఆడివిదేవులపల్లి, చిట్యాల, తాళ్లపల్లి, తీర్థమాలెం, వీరప్పగూడెం, యుర్కిగూడెం, మునిమానిక్యము, పులిచాలపాయం మున్నగు గ్రామాలలో వ్యవసాయోత్తర పశువులునశించినవట. పైరులుఎండిపోయినవి, పశువులకు కొన్నాళ్లువరంగలుజిల్లానుండి గడ్డితెచ్చితెచ్చి ఉడకు పశువులకు బండ్లలాగుశక్తిలేనందున మానివేసినారు, వ్యవసాయపశువులు నేలపోవుచున్నవి, ధరలు హెచ్చుటచే మాలమాదిగల, లంబాడీలు, వ్యవసాయకూలీలు పెండ్లలగుబీదజనులు ధనికుల యిండ్లపైబడి పీడించుచున్నారు, ఈగ్రామాలనుండి మిరియాలగూడెమునకుపోయి పరుకులుతెచ్చుకొండ్లు ఈకొండ ప్రాంతములు ...డిపోవుదు నిట్లుగా పెరచెట్లనుండి దేవరకొండతాలూకాలో ధునకు కలియునట్లు మూడు సంవత్సరములక్రింద చేయించిన కచ్చారోడ్డును యిప్పుడుపూర్తిగా మరమ్మతుచేయించినచో కూలీపనులు దొరకగలవని ఏలేఖరిసూచించినాడు!

లింగంపేటనుండి ఒకరు అక్కడవ్యవసాయపుపశువులను అడవులలో మేపుకొనుటకు పంచరాయిమాఫీచేయించవలెనని సూచించినాడు. ఆ ప్రాంతాలలో పోచారంవాగుకు ఆనకట్టువేసి, అక్టో ౧౯౧౧ మైళ్ళదూరమున నాగారంఅను వాగుకుమంతడిచేయించి ఒకపాయికొల్పతీయించినచో మెంగారం, శెట్టిపల్లి, పలువర్ల, బోల్లారం, ఇంకనుఅయిదారుగ్రామములకు నీరుసప్లయి అయి వర్షాకాలమున చెరువులోకినీరువచ్చి పైరులు ఫలించగలవని సూచించినాడు. మరియుఈతడు లింగపల్లిమట్టుపట్టుల గ్రామాలనుంచి పలువర్ల అను గ్రామానికి రహదారి బంద్లుపడమునకై ౧౩౫౦ ఫ లో శంకుస్థాపనచేసిన రోడ్డును ఇప్పుడుపోచారంవరకు చేయించుటవల్ల కూలిపనులు లభించగలవనికూడసూచించినాడు

జనగాంతాలూకాలోని చెన్నూరునుండిఒకరు ఈసారిప్రభుత్వమువారు ఖరీఫునకుఎంతఎక్కువగా మాఫీలిచ్చిన అంతసౌకర్యమగునని సూచించినాడు, చెరువుకు నీరురాలేదు. బావులక్రింద వేసినపైరుకైనాకూడనీరుదొరకుటలేదు, ఆగ్రామంలో రెండుమూడు యిండ్లవైశ్యులు బీదరైతులకు ధాన్యసహాయము చేయుచున్నారు. చెన్నూరుగ్రామము చుట్టుపట్టుల తీగవరం, బిక్కనూరు, పాలకుర్తి, బొమ్మెర, దడిచేపల్లి, గూడూరు, ఇప్పగూడెం, సముద్రాలమున్నగు గ్రామాలలో కూడ క్షామపరిస్థితులున్నవి,

మాచారెడ్డి(?)పేట తాలూకాలోనిపరిస్థితులనుమాన్యకీయనిలేఖరి తెలిపినాడు. అక్కడ చెరువులు ఎండిపోయినవి, బావులలో ఊటనిలచిపోయినది వర్షాలులేవు. తపకపల్లి గ్రామప్రాంతములో అన్నాలులేక గ్రామాలువదలిపోవుచున్నారట, ఎందరో తమపశువులను ఆకలిమాడలేక పసుపు కుంకుమలు పెట్టివదలుచున్నట్లు తెలియుచున్నదట— కొన్నిగ్రామాలలో పశువులు పెద్దరోగముచే చచ్చుచున్నవట, కొందరు పశువులను అతితక్కువధరకు అమ్మివేసికొనుచున్నారట.

తపకపల్లిలో ప్రభుత్వముధాన్యం దోపిడిచేయబడినట్లును, నిమ్మకల్లు, పోలిపోలు గ్రామములో దోపిడిగాంద్రకు ఏమియుచిక్కనట్లును తెలియుచున్నదట మాచారెడ్డిపేటకరణాలకు ౧౫ ఒకొక్కరూపాయకు బియ్యమునకొనువారికి ధరలు హెచ్చుటచే రూ ౧ కి ౫ శేర్లమాత్రమే అమ్ముమన్నవాళ్లనుంచి ఇప్పుడు ౬౨ శేర్లు అమ్ముబడునట్లు అజ్ఞచేసినారట,

వరంగలుజిల్లాలోని పాఖాల తాలూకాలో శేసినపైరులు మాడిపోయినవి, అడవిఉద్యోగులు పుల్లరకొరకు నాగళ్ళపన్ను వసూలుచేయుచున్నారు,

హైదరాబాదుప్రాంతములో గొల్లపూడినుంచి గొర్లపాడుఅను గ్రామమునకు ఇదివరలో ఒక రోడ్డుచేయించదలచి కొలతలుతీసుకొనియుండిరి ఇప్పుడు వ్యవసాయపుకూలిజనులకు కూలిపనులు దొరకగలవని ఒకలేఖలోసూచింపబడినది.

నల్లగొండజిల్లాలో దేవరకొండతాలూకాలో మల్లెపల్లిచుట్టుపట్టులగ్రామాలలో వర్షాభావమువల్లపంటలు ఎండిపోవుచున్నవి పశువులకు మేత, త్రాగుటకునీళ్లు లేవు. వ్యవసాయకూలీలుకొందరు ఆహారములేక మరణించుచున్నారు—

ఇల్లెందుతాలూకాలో మొత్తము ౬౫ గ్రామాలలో ౬ జాగీర్లు, అగ్రహారములు కలిసియున్నవి, ౧౫ ఇజారాలు ఇక్కడరైతులకు సొంత పట్టాలులేవు. మరి ౨౦ గ్రామాలుమన్యప్రాంతములోనుండి అక్కడి జనులు నాగరికజ్ఞానము లేకయున్నారు— ఈప్రాంతములో కొండవాగులును, వాటిలోత్రవ్వుకొను చెలములును మాత్రమే నీటిఆధారములు. అంతేకాని పెద్దపెద్దచెరువులు గాని మరమ్మతుకుంటలుగానిలేవు. అయినను భూములకు పూర్వపుబందోబస్తులో ఉన్న ఖుష్కీధారాలను [అవ్వల్] పెంచి తరిజమలో తరిధారా ఏర్పాటుచేసి వసూలుచేయుచున్నారు. తరిక్రింద ౧౫ గ్రామాలుమాత్రమే సరియైన చెరువుకుంటలు గలిగియున్నవి, ఈసారివర్షాలులేక పుణాసపైరులుపూర్తిగా పాడగుటచేతను, అవిపైరులు మొత్తము ౧౦వేల ఎకరాలకును. సుమారు ౧౦౦౦ ఎకరాలుమాత్రమే సాగుచేయబడి, వర్షములేకయున్నందువల్లను సాధారణముగానే రైతులకున్నకష్టములు మరింత హెచ్చినవి— పశువులకు మేతలేదు— బందరాయి అప్పతేపూర్తిగనశించినది. కాబట్టి ఈతాలూకాకు వుణాసలు అధికముగాపూర్తిగా మాఫీఇప్పించుచు యిూలాభమును పట్టేదారులేగాక కాస్తుకారులు, కవులుదారులు, షిక్మీదారులు, అసామిషిక్మీదారులు పొందునటుల వ్యవస్థచేయవలెననియు, రైతులకు షిక్మీదారులకుగల కార్లకు తకావిఋణములు యిప్పించవలెననియు, కరువుపనులు జరిపించవలెననియు, తినుబండారములు అమ్ముకొనుటకు వారిని ఆదేశించి ధరలను క్రమబద్ధీకరించవలెనని విలేఖరి సూచించినాడు. ఈ తాలూకాకు మొత్తము ౧౦౦౦ రూపాయలు తకావిమాత్రము మంజూరైనట్లుతెలియుచున్నది. ఇది చాలదనియు విలేఖరిసూచించినాడు

కరువుదోపిడ్లు

ఇల్లెందుతాలూకాలో కరువుచెబ్బవల్ల ఆకలిబాధలు పడలేనివారలు అక్కడక్కడలూటీలు ప్రారంభించియున్నారు. ఈవిషయములోనికి సంబంధించినట్టియొక అభియోగము ఇల్లెందుతాలూకాన్యాయస్థానములో నడచుచున్నది.

మార్కాపేటతాలూకాలోని అనంతవరంనుండి సుమారు ౨౭ నలేదివ వచ్చినవార్తలో మరికొన్ని దోపిళ్ళసంగతులు, ౧౫ మందితో జాన ఒకసాహుకారుబండికి అమలాపురమునకు పోవుచుండగా హరిజనులు వెంబడించి గింజలను ఇండ్లకుతీసుకొనివచ్చిరి చిన్నపెద్దలు హాకారుగింజలను సాహుకారులకుఇప్పించినారు అభియోగము లేలేదట. అదేరోజునఒక కోమటి పాడిఅన్నము తీసుకొని పోవుచుండగా అనంతవరం గ్రామకాపురస్థులగు ఒకమాలడు అమాంతముగా బలవంతముగాతీసుకొని తాతేభక్షించెనట. ఇప్పుడు బీదరైతుల సహాయార్థమై శ్రీవంటెద్దు నరసింహారెడ్డిగారు చందాలు వసూలు చేయుచున్నారు.

చందాదారులకు మనవి

చందాదారులు మా కార్యాలయమునకు జాబులు వ్రాయునపుడు, మనిఆర్డర్లు బంపునపుడు, తమ చందానెంబరు వ్రాయుటయందు తగుశ్రద్ధ గైకొనుటలేదు. చందా నెంబరు వ్రాయనిచో వెంటనే జవాబీయుటకు వలనుపడదు కాన చందాదారులెల్ల ముఖ్యముగ గమనింపకోరెదము.

మేనేజరు, గోలకొండపత్రిక

గోలకొండపత్రిక

వృషనామ సం॥ భాద్రపద బ॥ 3

సోమవారము

మన వ్యవసాయము

౨

మన తెలంగాణా రైతు ఇప్పటి పరిస్థితులలో ఎన్నటికిని వృద్ధికి రాడు. అందుచేత మన రైతు నిజముగా వృద్ధికి రావలెనంటే ప్రభుత్వము వారును ప్రజానాయకులును బాగా ఆలోచించి అతని వృద్ధికి అవసరమగు విధానము నవలంబింప జేయవలెను. కొన్ని మాకు తోచినవి తెలుపుచున్నాము.

౪. తరీసేద్యమువలన రైతులకు లాభం లేదు. వెంటనే బావుల క్రింది పొలాలకన్నింటికిని ఖుష్కీ పన్నునే విధింపవలెను.

౫. చెరువుల క్రింది భూములలో నీటిపన్ను తీసుకొనవలెను.

రైతులకు తమ భూములలోని చెట్లపై ఈదకు ఈత తాటి అన్ని చెట్లపై సంపూర్ణాధికారముండవలెను.

రైతులను పటేలు పట్వారీలు గిర్దావర్లు మున్నగువారు బాధించకుండా భూమిశాసనములలోనే ముఖ్యమగు మార్పులను చేయవలెను.

రైతులకు సర్కారువారు అప్పులను ఇయ్యవలెను. ప్రభుత్వము వారు "తఖావీ" అను పేరుగల బాకీలను రైతులకిచ్చుచుందురు. దాని వలన రైతుల కేమిన్నీ లాభము లేదు. ఈ సంవత్సరము మొత్తం రాష్ట్ర రైతులకు 3 లక్షల తఖావీని మేతకొరకిచ్చినారు. కొన్ని తాలూకాలకు ౨౦౦౦ రూ॥ లభించినవి. అవి గ్రామాలపై పంచిపెట్టబోయిన గ్రామానికి ౨౦ లేక ౪౦ దొరకును. ఒకవేళ ౧౦౦ వరకు దొరకెననుకొందము ౧౦ మంది రైతులే కోరిరనుకొందము తలా ౧౦ రూపాయిలు దొరకును. కాని అవది కూడా వారికి దొరకవు. ఎట్లనగా పది, యిరువై మైళ్లు నడిచి పోవుట, రెండుదినాల భోజనము ఖర్చులు తాలూకాస్థానంలో భరించుట, దరఖాస్తును ఉర్దూలో వ్రాయించినందుకు కొంత, తన (నిషాందెహి) గుర్తు పరిచయంచేసిన వానికి కొంత, సేగేదారడిగితే కొంత, జమానతిచ్చినవానికి కొంత ఈ విధంగా ఖర్చించుకొని వెంటవచ్చిన పటేలు పట్వారీలడిగితే వారికిన్ని కొంత ముడుపు చెల్లించుకొన్న తర్వాత పదిలో అయిదు రూపాయిలే రైతునకు మిగులును. మళ్ళీ ముందు సంవత్సరం రైతునకు ౧౦ రూ. చెల్లించుకోక తప్పదు.

౬. ప్రతి గ్రామములో బలవంతముగా రైతులను ధాన్య సహకార సంఘములను ఏర్పాటుచేసికొనునట్లు చేయవలెను. పశువుల భీమా బలవంతముగా చేయించవలెను. ఈ రెంటిలో రైతు ల ప్రతినిధులే అధికముగా ఉండవలెను. కాని అధికారుల ఆధిక్యతకాని దబాయింపుకాని ఉండకూడదు.

౭. ప్రతి గ్రామములో గ్రామస్థుల కందరికిని పశువుల మేపుకొను బంజరు ప్రత్యేకించవలెను. ప్రతి రైతున్నూ ఒకటి రెండావులను పెంచవలెను. విత్తనము కోడెను ప్రభుత్వము వారు సప్లై చేయవలెను.

౮. మన వ్యవసాయశాఖవారు, రైతులకు సరియైన బోధలు చేసినట్లు కావరాదు. రైతులకు ఉర్దూ రాదు. వ్యవసాయశాఖవారు ముల్కీ భాషలలో ప్రచారము చేయుటలేదు. ఏకొన్ని కరపత్రాలో ముల్కీ భాషలలో అచ్చుకొట్టిన చాలదు. వ్యవసాయశాఖలో ప్రతి ఉద్యోగి ఒక ముల్కీ భాషను అనగా తెనుగు మరాటీ కన్నడము లలో ఒకదానిని బాగా నేర్చియుండవలెను. అట్టివారు నిరంతరము గ్రామాలు తిరిగి రైతులలో ప్రచారము చేయవలెను. వ్యవసాయశాఖలో కనీసము సగముమంది అధికారులను ముల్కీ వ్యవసాయకులలోనుండి తీసికొని శిక్షణనిప్పించి నియామకము చేయవలెను.

౯. తహసీల్దారులు వ్యవసాయము డిగ్రీ పొంది తీరవలెను. తహసీల్దారుల దౌరాలుకొట్టుట, పటేలు పట్వారీలను బెదరించుట, పన్నులను నిర్ణయమైన తిథికి గొప్ప దినాలముందే వసూలుచేసి తమఘనతను చాటించుకొనుట ఇట్టివన్నియు పూర్వకాలం ముచ్చట్లుగా నుండవలెను. వ్యవసాయము సంగతి తెలియని తహసీల్దారు వ్యవసాయకులకు ఏమి సహాయపడగలడు! వ్యవసాయకులవద్ద పన్నునుమాత్రమే లాగుచుండు తహసీల్దారు బిల్లుకలెక్టరుకన్న ఎక్కువ పనియేమిచేసినట్లు! కావున ఇకముందు తహసీల్దారుగా నియామకమగువారిని వ్యవసాయపు డిగ్రీలను పొందునట్లు చేయవలెను. అట్టి తహసీల్దారు కొత్త వ్యవసాయ పరికరాలను తెప్పించి తమ కచ్చేరీలో ఉంచి గ్రామాలదౌరాచేసి రైతులకు వాటిని ఉపయోగించే విధానము నేర్పవలెను.

౧౦. మేతలను పాములువేసి నిలువయుంచుటను గురించిన విధానములను రైతులకు బాగా బోధించవలెను.

౧౧. ఎరువుల ఉపయోగమును తెలంగాణా రైతులెరుగరు. గ్రామాలంతయు ఎరువు మురికి దుర్వాసనతో నిండియుండును. దానిని పెంటలకు చేర్చరు. అట్లు చేర్చనందున వచ్చే లాభము లేకపోగా ఆమురికి ఊరంతయు వ్యాపించి కలరావంటి వ్యాధులను వ్యాపింపజేసి రైతుక్షయానికి సహాయపడును. మూర్ఖ రైతులు వ్యాధులను పోగొట్టుకొనుటకు వైద్యులను పిలిపించుటకు మారుగా ఏవో క్షుద్ర దేవతలు తమ్ము పట్టినవని భావించి వాటిని వదిలించుకొనుటకై పోతులను మేకలను చంపుదురు.

౧౨. రైతు కేవలము పంటవల్ల వృద్ధికి రాడు. పాడికూడ అవసరము. ఇప్పుడు నిజమైన నెయ్యిదొరకుట దుర్లభమైపోయినది. ప్రతి రైతు రెండుమూడు ఆవులను పెంచిన మంచి నెయ్యిని సిద్ధముచేసి అమ్ముకొని లాభము పొందవచ్చును. పైగా వానికి సేద్యానికై పశువులను వేరుగా కొను అవసరమున్నూ ఉండదు. గృహపరిశ్రమలవల్ల లాభముండదనుకొనుట భ్రమ. మిషనులతో గృహపరిశ్రమలు పోటీ చేయజాలవు. కావున మిషనుల పోటీలేక నిజముగా లాభదాయకమగు గృహపరిశ్రమలేవో నిర్ణయించి ప్రభుత్వము వారు జనులలో వాటిని వ్యాపింపజేయవలెను.

౧౩. సహకారసంఘము (కోఆపరేటివ్ సంఘాలు) మన రైతులకు బాగా ఉపయోగపడుటలేదని ఎవ్వరినడిగినను చెప్పగలరు. కారణమేమి ప్రభుత్వము వారు విచారింపజేసి తెలుసుకొనవలెను.

౧౪. అన్నిటికన్న ముఖ్యమైనది రైతులకు తమపంటలను అమ్మకము చేయుటలో నేర్పు కావలెను. రైతులు సంవత్సరమంతయు కష్టపడి దగ్గరి వ్యాపారస్థలానికి తీసుకొనిపోయినప్పుడు అక్కడవానికొరకే చూపెట్టుకొని కూర్చుండియుండిన వ్యాపారస్థులు వానిని తిరుపతికొండలో నిలువుదోపిడి చేసినట్లుగా చేయుదురు. ధరచెప్పేదిఒకటి ఇచ్చేదిఒకటి. తూకములో వ్యత్యాసముండును. పైగా ఊరకైనను "ఒరేసీసరుకులో మన్నెక్కువ రాళ్లెక్కువ తాలెక్కువ" అని యేదోవంకబెట్టికొంతకొట్టివేయుదురు. తూకముచేసేఅప్పుడు గుమాస్తాలభాగము కొంత అని, ధర్మానికేదో కొంతఅని కొట్టివేయుదురు. పట్టీవేసేఅప్పుడు చాలా తావులలో నెలవడ్డీఅని ఊరకనే ఒక నెలవడ్డీ లాగుకొందురు. పైగా ధర్మాదాయము పేర కొంతగిల్లుకొందురు ఆధర్మంపేర తీసుకొన్నపైకాన్ని సావుకార్లు సకుటుంబ పరివారముగా తిరుపతి శ్రీరంగము కాశీ రామేశ్వరం ప్రయాణం చేసినందుకు వ్యయముచేతురు. ఈవిధముగా రైతును లేవడీపట్టించుచుందురు. దానిని దృష్టిలోనుంచుకొనియే ప్రభుత్వము వారు మార్కెటు శాసనము అందందు ప్రవేశపెట్టినారు. కానిఅవిఎక్కువగా రైతులకు యేలాభాకారికాదని వినుచున్నాము.

ఈవిధముగా మన జనాబ్ జిన్నాగారి ౧౪ సూత్రాలవలె రైతులు కొన్ని వరాలు కోరవలసియుండును. వాటిని ప్రభుత్వము వారు అమలుచేయించవలెను. రైతులు సుఖముగానున్నారను మాట వింటే మాకదియే చాలును. అప్పుడే విధాన మెట్లవలంబించినారని ప్రశ్నించు వారుండరు.

గోలకొండ డైరీ

౧౩౫౧ ఫ.

డైరీల కై వచ్చు జాబుల వన్నిటిని క్రమక్రమముగా వీ. పీ.లు చేయుచున్నాము. ఈపని చాలా పెరిగినందున కోరినవారికి తొందరగా పంపజాలకున్నాము. కాని వీలైనంతతొందరగా ఈవారములోనే పంపగలము. ఇక డైరీలు ఇంచుమించు (౫౦౦) మాత్రమే మిగిలియున్నవి. మరల ముద్రించుటలేదు. డైరీలు అయిపోయినవెంటనే ఆసంగతి పత్రికద్వారా తెలుపుదుము. ఆటుతర్వాత అభిలాషులు అనవసరముగా జాబులవ్రాసి టపాఖర్చును భరింపకుందురు గాక.

క్యాలికో డైరీ వెల ౧ రూపాయి

సగం చర్మం	౧-౬-౦
పూర్తి చర్మం	౨-౪-౦
రెండు కానివి	౦-౧౪-౦

(టపాఖర్చు ౫ అణాలగును)

గణపతి ఉత్సవములో అల్లరి

ఇద్దరు ప్రమాదస్థితిలో

౧౪౪ సూత్రప్రయోగము

(ఒకవిలేఖరి) వరంగల్లు

వృషసం॥ భాద్రపద శు-౧౪ గురువారం ఉదయమునుండి అఫీసర్ల దేదీప్యమైనగలాటా, జరుగకుండ తీసికొనుయేర్పాట్లు చేయుచు వేయికన్నులతో మాస్తు చేయుచున్నారు కాని వారియొసుటనే అల్లరులు ప్రత్యక్షమయినవి.

వరంగల్లు కాశిలింగేశ్వరాలయమునుండి సాయంత్రం ౫౦॥కు గణపతినిమజ్జనము లేరి సామ్రాట్ కొండకుపోయేదొడ్డునుండి వెంకటేశ్వరాలయము ప్రక్కనుండి చిన్నవారిదిగుండా దాదాపు ౩ వేలజనము మేళతాళములతో వెళ్లుచుండగా కొందరు ముసల్మానులు ఆకాసముగా కర్రలతో కొడుట, రాళ్లతో విసురుట ప్రారంభించినందున పేనవాపి ఉ. ధికారులకు తెల్పగా, వారునిర్భయముగా ఉండవలసినదని మీకేమి భయంలేదని తెల్పినందున పేరుమోసికొని, తావాయుండువరకు పోగానే కచ్చావాండ్లకు అర్థముయిన్న ఇడిన యా ప్రక్కనగల అకారవు వరింగరిగారి మేడపైనుండి కొందరు కురకలు రాళ్ళవర్షము రధముపైనను, హిందూజనముపైనను కురిపింపుచు, క్రిందనుండి లాఠీలతో బాదగా హిందువులకు సేవలకు తలగాయములు, గుల్లరగాయములు తెక్కనమించినందున భరించలేక పలాయనమయిరి. ఇంతలో పోలీసువారు తమనుతావిచ బాగుండదని కాబోలీసు కపోవుమండ హిందువులకొందరు సేవకొరకు బస్తుమండ పావుఖర్లాంగుదూరమునవున్న తురుకల హోటలునుండి యిత్తెహాదుల్ ముసల్మీను వారు కొందరు ఉల్లిగడ్డ పోగానే కుండగొండ్లను తురకలు అమాంతముగ సంపుకైలకే, కర్రలతోను, రాళ్లతో కొట్టుచు బల్లెములతో పొడుచుచు వాసాళ్ల భర్సనచేసినందున ఆ సేవకులకు గాయములు తగిలినవి. ఒకరిద్దరు ప్రాణాపాయస్థితిలో నున్నట్లు తెలియుచున్నది, యిూఘోరమంతయు అధికారుల యెదుట జరుగుచుండగానే వానదేవుడు కరుణించి యిూకల్లోలాగ్నిని కుంభవర్షముతో రాత్రిపన్నెండు గంటలవరకు చల్లార్చెను.

తెల్లవారి ఉదయం ౫గంటలనుండి ౧౪౪ సెక్షన్ ప్రయోగించిరి మరి గామవ్యాపారస్థులందరు, మార్కెట్టు, దుకాణములు బందు చేసిరి. ప్రజలు భీతావహులైయున్నారు.

సర్ఫెఖాసుకు అనుగ్రహం

వర్షాలు లేనందున మ.ఘ.వ. నిజాంగారు తమ సర్ఫెఖాసు ఇలాఖాలలో తఖావీగాను ౧౨ లక్షరూపాయిలనిచ్చుట కాజ్ఞాపించినారు— పైగా ౨౬-౨౪౭౪రూ॥ ముకర్రమాబాదు తాలూకాలో కూలీలకు ఇండ్లుకట్టుటకుఇయ్యనున్నారు—వర్షాలులేనిఇతరతాలూకాలోను యిూవిధముగానే సహాయపడనున్నారు—వ్యవసాయకుల అవసరాలపూర్తి చేయుటకై చాలాగడ్డి సమకూర్చబడింది

హైదరాబాదు బజారు ధరలు

తేది ౨-౧౨-౫౦ ఫ.

పల్లా ౧కి ౧౨౦ శేర్లచొప్పున ధరలన్ని వ్రాసితి

వస్తువు	పల్లా ౧కి ధర రూ	అ	పై	
కచిడీ సాంబర్లు	౨౫ నుండి ౨౫౪			
సంబర్లు	౨౪	౬	౦	
ఢిల్లీబోగాలు	౨౨	౬	౦	
రాంసాగర్లు తెల్ల	౨౨	౦	౧౦	
హసన్‌గ్రాం	౨౦	౦	౦	కొత్తవి
	౨౩	౦	౦	పాతవి
ఆర్కాటీ	౨౧	౦	౦	కొత్తవి
"	౨౨	౦	౦	పాతవి
కోసామణి	౨౦ నుండి ౨౦౪ వరకు			
బుదంములు	౧౭	౦	౦	
జోనరి	౧౯	౦	౦	
గోధుమలు				
షర్బతి	౨౨	౬	౦	
బన్సి	౨౧	౦	౦	
అమ్మకి	౨౦	౬	౦	
పోటీదాల	౨౦	౦	౦	
ఎరగోధుమలు	౧౯	౦	౦	
జొన్నలు				
తెల్ల జొన్నలు	౧౨ నుండి ౧౧౪ వరకు			
పచ్చజొన్నలు	౧౦	౬	౦	
మడికట్టు జొన్నలు ౧౦౪	౧౧	౦	౦	
సెనగలు	౧౩	౮	౦	
కంములు ద్యాంరని	౧౦	౮	౦	
మినుములు	౧౪	౬	౦	
అంకెలు	౧౪	౬	౦	
సజ్జలు	౧౧	౪	౦	
పప్పులు				
సెనగ పప్పు	౨౩	౦	౦	
కంది "	౧౪, ౧౭	౦	౦	
పిరిసెనగ "	౨౧ ౨౧	౯	౦	
అంకె "	౧౩	౬	౦	
మినప "	౨౨	౬	౦	
పెసర "	౨౨	౦	౦	
బెల్లము	౧౫౪ నుండి ౧౬ వరకు			
ఉప్పు	౧౨, ౧౧	౬	౦	
ఉల్లిగడ్డ	౧౬ నుండి ౧౫౪ వరకు			
వరుగు మంచిది	౩౦ నుండి ౨ వరకు			
చక్కెర మణుగు [౪౦ సేర్లు]				
జావా " "	౧౪	౦	౦	
బొంబాయి "	౧౩	౧౪	౦	
మద్రాసు " "	౧౩	౧౫	౦	
నిజామాబాదు " "	౧౩	౧౨	౦	
ఎర్రచక్కెర, పల్ల	౧౩, నుండి ౧౫ వరకు			
దర్గచక్కెర " ౪౦ సే.	౧౬	౧౨	౦	
ఎల్లిగడ్డ మణుగు ౧౨ సే.	౪	౧౨	౦	
అల్లం " "	౪	౧౨	౦	
మణుగు ౧౨ సే.				
కొబ్బెరనూనె "	౪	౬	౦	
కుసుమనూనె "	౫	౦	౦	
నువ్వులనూనె "	౪	౬	౦	
వేరుశెనగనూనె "	౪	౦	౦	
కిరోసిన్ (గ్యాస్) " డబ్బా ౧కి	౪-౧౨-౦			
నెయ్యి మణుగు ౪౦ సేర్లు				
విదరు నెయ్యి "	౬౦	౦	౦	
తెలంగాణా "	౪౫	౦	౦	
వనస్పతి డబ్బా ౧కి	౧౧	౨	౦	
బంగారు తులా ౧కి	౫౦	౬	౦	
వెండి ౧౦౦ తు	౬౨	౦	౦	
" తు ౧కి	౦	౧౧	౬	
సవరన్ ౧కి కల్దార రూ॥	౨౭	౬	౦	
మారకం				
పాలీకి కల్దార్లు	౧౬	౫	౬	
కల్దారుకు పాలీలు	౧౬	౩	౬	
ఆముదాలు బస్తా	౧౧	౪	౦	
వేరుశెనగ "	౭	౪	౦	
బుడ్లు పల్లా ౧కి	౭	౪	౦	
పప్పు "	౧౨	౦	౦	

గమనిక:—

ధరలు వీలైనంతవరకు సరియైనవిగా తెలుపుదుము— అయినను ఏమైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులు కాజాలరు.

(ఫత్తారీనవాబు, హైదరాబాదురాష్ట్ర)

ప్రధానామాత్యుని ఆకాశవాణి సందేశము

ఛత్తారీనవాబుగారు ౧ సెప్టంబరునాడు హైద్రాబాదు ప్రధానామాత్యపదవిని స్వీకరించిరి. ౪ సెప్టంబరునాడు సాయంత్రము ౭-౩౫ గంటలకు హైద్రాబాదు రేడియో (ఆకాశవాణి) స్టేషను నుండి హైద్రాబాదుప్రజలకేర ఒకసందేశమును స్వయముగా ఈక్రిందివిధముగా ఉర్దూభాషలో వినిపించిరి:-

"అలాహజరత్ సుల్తానుల్ ఉలూం హైదరాబాదు, బరారుప్రభువులు (వారిరాజ్యాన్ని వారిని కూడను దేవుడురక్షించుగాక) ప్రత్యేకదయతో తమయొక్కయు తాము ప్రియమైన ప్రజలయొక్కయు సేవకై నన్ను నియామకంచేసిరి. తప్పచేయుట, తప్పుదారిలోపోవుట ఆదికాలము నుండి మానవుల స్వభావములో ఒకభాగమై యున్నది కాలోకించిన్నట, పరిపరాహిత్యము అల్పశక్తి ఉన్నప్పటికిని శ్రీవారి అభిప్రాయానుసారము 'సేవినవారిఆజ్ఞ' అని మనవిచేసుకొనుచు నేను ఈముఖ్యవిధియొక్క భారమును నాబలహీనమైన భుజములపై యెత్తుకొను సాహసము చేసియున్నాను. మరియు దేవునిదయయొక్క ప్రభువుగారి ఆజ్ఞాపాలనములో ఉద్యోగ నిర్వహణమునకై నా ఉద్యమ ఇచ్చటికివచ్చియున్నాను.

హైద్రాబాదు ఆకాశవాణినుండి ఈదినము నేను కేవలం ఇంతమాత్రము మనవిచేసుకొనవలసి యున్నది. ఆదేమనగా మనయజమానులును హితాధికారులును అయినప్రభువుగారు నాపై ఏవిశ్వాసముతో నన్ను గౌరవించియున్నారో దానిని దృష్టిలోనుంచుకొని నేను అనేకయా మందిలాలలో ప్ర జ ల లో ప్రతిష్ఠక్తియుండును, పరిశ్రమను నేను అలాహజరతుగారి ఆజ్ఞ ప్రకారము అనుసరణముగా న్యాయవిధిని నెరవేర్చుటకు శక్తివంచనలేక ప్రయత్నము చేయుదును. ఇప్పుడు మీయొక్క గౌరవము నాగౌరవము గాను, మీయొక్క మేళ్లు నామేళ్లుగాను, మీఅభివృద్ధి నాఅభివృద్ధిగాను, మీసుఖదుఃఖములు నాసుఖదుఃఖములుగాను ఎప్పుడెనయుండును. మీయొక్క కష్టసమయములో మీఆనందసమయములో అన్నివిధముల మీతో చేరియుండుదును. మరియు ఇకముందు మీయొక్క ఆర్థిక, నైతిక, శారీరక, సాంఘిక, శోభాభివృద్ధులు నాయొక్క ఆదర్శము కాగలదు.

నేను నాయొక్క రక్తముయొక్క కడపటిబొట్టును మీసేవకైనను ఖర్చుచేసి మీఉద్యమములన్నింటిని సాధించి నెరవేర్చుటకు ప్రయత్నం చేయుదును.

ఈప్రయత్నమైనవిధి నెరవేర్చుటలో శ్రీప్రభుగారి భక్తియుక్తమైన ప్రజలలో మతకులభేదములేకుండా ప్రతివ్యక్తినుండియు సహాకారమును కోరుచున్నాను. ప్రపంచములో ఏవస్తువుకూడా దేవుని ఆజ్ఞలేనిది అస్తిత్వములోనికి రాదని నావిశ్వాసము.

(ఆఁబీసుస్త్రములో చెప్పినట్లుగా)

"దేవుని శెలవులేనిది పరమాణువుకూడా కదలజాలదు" అనునది నావిశ్వాసమైయున్నది. నాకులయొక్కయు, దేశాలయొక్కయు అదృష్టాలు వ్యక్తులయొక్కయు సంఘములయొక్కయు అదృష్టములనెలకే దేవునియొక్క సంకల్పముపై ఆధారపడియున్నదని నేనుఅనుకొనుచున్నాను. అందుచేత నేను పరమాత్మయొక్క సాన్నిధ్యములో భక్తితో ముకుళితహస్తుడనై ప్రార్థించుటయేమనగా అతడుతనఅనుగ్రహముచే నాప్రభువుయొక్కయు దేశముయొక్కయు, నిజమైనసేవావిధులను ఉత్తమవిధానమునై నెరవేర్చుటకుశక్తిని ప్రసాదించుగాక!

"ఈనా ప్రార్థన నాపైనఖిలప్రపంచము తథాస్తుఅని అనునుగాక"

ఇకమిమ్ములందరిని దేవునిసంరక్షణకై సమర్పించుచున్నాను. ఉత్తమస్థానమందుండు ప్రభువుగారిని మనపై శాశ్వతముగా స్థిరపరుచుటకును శ్రీవారి చల్లనినీడలో ఆనందమున కాలమునకు నిజమైనసేవ, ఆజ్ఞాపరిపాలనము చేయుటకును దేవుడు అనుగ్రహించుగాకఅని ప్రార్థించుచున్నాను. తథాస్తు.

బాగెఆమాలో ఛత్తారీనవాబుగారి నమాజు

గతశుక్రవారంనాడు ప్రధానమంత్రి ఛత్తారీనవాబుగారు మక్కామసీదులో నమాజుచేయుటకై ప్రకటించియుండిరి. అందుచేత మక్కామసీదులో ౧౫౦౦౦మందికి మించి ముసల్మానులందు కూడియుండిరి.

కాని ౧-౩౦గంటలకు బాగెఆమాలోని ఉస్మానియామసీదులో శ్రీవారితో సాటిగా నమాజుచేయుటకురాకనై మ.ఘ.వ. నిజాంగారు ఛత్తారీనవాబుగారికి వర్తమానము పంపినందువల్ల వారచ్చటికి విజయంచేసిరి. నవాబుగారు శ్రీవారితో కూడా నమాజుచేసిరి.

విందు

ప్రధానమంత్రిగారిగౌరవార్థము సర్ కమాల్ యార్జంగ గారురాను న్నారు శుక్రవారంనాడు ఏర్పాటుచేసినారు.

— —

దానము

మ.ఘ.వ. నిజాంప్రభువుగారు సికింద్రాబాదులోని సెంట్ జార్జ్ చర్చికి సెలవు౫౦౦రూపాయలు ... ఇయ్యుటకు ఆజ్ఞాపించియున్నారు.

ఢిల్లీ సత్యాగ్రహులు బాదేపల్లికి రాకడ.

(ఒకవిలేఖరి)

బాదేపల్లి ౘ ౨౭ మెహరు సన్ ౧౩౫౦ ఫసలీ

ఈదినం ఢిల్లీకి పాదచారులుగపోవు సత్యాగ్రహులగు శ్రీయుత భీమునిర్మలానంద సాధు గారు కృష్ణాఆశ్రమము తిరుపతిన్నీ నెల్లూరుజిల్లా మరియు వీరిఅనుచరులు యం. శంకరమోహన్ డాక్టర్ శకుంతలాబాయి గురుకీతిగారు ముగ్గురుసాధువేషధారులు కాంగ్రెసుఝండాలు చేతబట్టుక, పాదచారులుగా బాదేపల్లికిదయచేసి శ్రీయుత మెమునూరు ఖండేరావు గారిగృహములో బసచేసిరి. వారువచ్చినతోడనే ఒక పోలీసుజవాను కనుకొని మరికొందరి పోలీసువారితో వచ్చి పాదచారిగవచ్చినసాధులను అలసటతీసుకొనకుండకనే పెట్టిరి. వారిపుట్టుపూర్వోత్తరాలను కులగోత్రాలను విచారించి వ్రాసుకొనిరి. ఇంతటితో పూరా కొనక హెడుకానిస్టేబిల్ గారు మూలనున్న మూడుఝండాలనుచేతిలో పట్టుకొని ఇదేమిటని అడిగిరి. సాధువు "త్రివర్ణపతాకము" అనిబదులుచెప్పిరి. కాని దీనిపైనున్న అప్పు కొట్టినారు? "చరఖా" అని సాధుగారుచెప్పిరి. "అట్లయితే ఇక్కడ ఉండకూడదు" అనికానిస్టేబుల్ గారు గట్టిగఅరచిరి. మేము కాంగ్రెసు వారము సత్యాగ్రహులము. శ్రీమహాత్మగాంధిగారి ఆదేశముపైన సేతురామేశ్వరమునుండి పాదచారిగబయలుదేరినాము. హైద్రాబాదుగుండా ఢిల్లీకి పోగలము. అనిసాధుగారు సవిస్తరముగచెప్పిరి. కానికానిస్టేబుల్ గారు ఇంతటితో తృప్తిపడక ఇక్కడ ఎప్పుడెడిగివారు? అని అడిగిరి. అందుకు సాధుగారు యిప్పుడే ఇంట్లో ఉన్నాము తాము సితిదినమును ఉంటేకేరాగలము. అనిచెప్పగ కాని ష్టేబుగారు వెళ్లిపోయిరి. "కోపం రాకూడదు" అనిహెడ్ కానిస్టేబుల్ సాధుగారికి చెప్పిరి. "కోపం ఉంటే మాకొంపలో సేనుండును. కోపందిగనిచే సేగాని సాధుకాజాలడు" అనిసాధుగారు సమాధానముచెప్పిరి. ఇంతటితో పోలీసువారు సాధుగారికి సలాములుకొట్టి వెళ్లిపోయిరి.

తర్వాత సాధువులు ఈగ్రామప్రజల భాషనేమిటి. వేషమేమిటి. స్త్రీలు పురుషులు మరియు శిశువులు పాడిపంటల పరిస్థితులగురించి తెలుసుకొనుటకు ప్రజలనుప్రముఖులను కొనుటకునువార్త పంపిరి. కాని ఎవరుకూడ రాకపోయిరి. ఈవిషయమువారికి తెలిసి ఈగ్రామమునకుగల అవిద్య పిరికితనమునకు చాలావిచారపడిరి. గ్రంథాలయము శ్రీ మెమునూరు ఖండేరావు గారియింటిలో నున్నందున తొవచ్చి పాఠకులకు సాధుగారినిఖండేరావుగారు పరిచయముచేసిరి. సాధుగారి దేశసేవను వాలంట్లాగముకు పాఠకులుప్రశంసించిరి. రెండవదినము కొలనగరం పైడునకరంద్వారా ఈ ౫-౩ కోజులలో హైద్రాబాదు చేరగలమని ఖండేరావుతో చెప్పి వెళ్ళిపోయిరి.

సంచోలి ఆర్టు పిక్చర్సు

ఖజాన్చి

13 వ వారము

ఇది ఇప్పుడు 13 వ వారము పందెంవేస్తూ పరుగెత్తుతూఉంది. దీనిపందెపు పోకడలు పసికట్టటానికి పలురకాల ప్రజలు అమామహమికతో హాలులోదూరటానికి పందెపుత్రోపులు త్రోసుకుంటున్నారు. కారణం? రమోలా రమణీయగీతలు, మనోరమ ముద్దుపోకడలు, యిస్మాయిల్ స్వేచ్ఛాభినయం!!! ఇంకేమి కావాలి? అవకాశం దొరకదని అందరూ ఆరాటపడుచున్నారు.

నిషాత్ సినిమా

(పూర్వపు సెంట్రలు)

ముగింపు తేది ౩౦-౯-౧౯౪౧

కేసరిపజిల్సు, ౧. రూ. ౧౫౦

1 అం	ధ్రి	2 కే	3 స	రి	■	4		5 వి
	■	6		■	7	ట	■	
8 ము	9	■	10	11	■	■	12	వి
■		■	13 ము		■	14	■	■
15 శ్రీ		16	■	తు	■	17 రా	18	
	■	19		■	20	ట		■
	■	డు	■	21	■		■	22
23 ము		■	24	ము	డు	■	25	కి

ఆధారములు (అడ్డము)

1 నిజాంరాష్ట్రంలో ఆంధ్ర సారస్వత సేవచేసే యేకైక మాసపత్రిక. 4 ఎండకాలము. 6 ఇక రెండువత్సరాల్లో ఇదిఅంతమొందునని కొందరు సిద్ధాంతంచేస్తున్నారు. 7 మన తెలంగాణా రైతును మంచి"ఇది"పురాణ బాగుపడేఅట్లులేదు. 8 ఆడదాని. 10 దీనికి ప్రాపదుగుణమున్నది. (తల్లక్రిప్పుడు) 12 దీన్ని ఖాదినివారే లేరు 13 పూర్వము. 15 గడచిపోయిన నక్షత్రాల్లో నొకటి. 17 ఇది మిగుల భయంకరమై మనుష్యాహారియై యుండేదని వాడుక. 19 దబ్బు కున్నంతవరకు ప్రాణమావాలకు లేనివద్దలేదు-20 తల్లికంద్రులకు బిడ్డల "ఇది"ఆహ్లాదకరంగా వుంటాయి. 23 ప్రతివారికి ఇది బాధకరము గానేయుండును 24 పురాణ ప్రసిద్ధ పురుషుడు. 25 మానవజీవిత పరమావధి.

మొదటి బహుమానము ౭౫ రూ.
రెండవ ,, ౫౦ రూ.
మూడవ ,, ౨౫ రూ.

నిబంధనలు

౧ చతురమునకు ౦-౪-౦ ౫ చతురములకు రు౧ ౦-౦. ఆయితుకంటె ఎక్కువ పంపువారు ప్రతిటికెట్టికి ౦-౩-౦ చొప్పున పంపవచ్చును. ఎన్ని చతురములైనను తెల్లకాగితముమీద సిరాలో వ్రాసి పంపవచ్చును. ఒకేసారి పదిహేను (౧౫) చతురములు పంపువారికి "ఆంధ్రకేసరి" ఉచితముగా సంవత్సరమువరకు పంపబడును. కొట్టివేతలు, దిద్దుబాటులుండినచో చతురములు అంగీకరింపబడవు.

ఫలితములు "ఆంధ్ర కేసరి" ఆశ్వీజ సంచికలో , ౧-౧౦-౧౯౪౧) ప్రకటింపబడును.

ఆధారములు (నిలువు)

1 మన దేశవాసులు భాషవిషయంలో ఇంకా అంధ్రప్రాయులై యుండరాదు.
2 గట్టి పిలుపు.
3 ఇదిలేనిది జీవించుటకు వీలులేదు.
5 పుష్కలము
9 ఎవ్వరికైనా దీనివల్ల నిష్ఠూరం తప్పదు.
11 ఇది బుద్ధిప్రాయమైనదట.
14 దీనిలో చిక్కిన పోనితప్పదు.
15 సుప్రసిద్ధ పుణ్యక్షేత్రము.
16 మహుడు
18 మన ఆవయవాల్లో నొకటి,
21 ఇది మిగుల ప్రమాదకరమైనది.
22 ఇతరుల దేకార్యము నిర్వహించదు

వివరములకు:- మేనేజరు, సుల్తానుబజారు, హైద్రాబాదు.

మతకల్లోలములు నణచు శక్తులు

కాంగ్రెసు కార్యదర్శి వివరణ

దేశములో మతకల్లోలముల నణచుటకు దో... తెగవారితో ఎట్టి సంబంధమును గా... పెట్టుకొనకుండ వారిని బహిష్కరించవలెనను అభిప్రాయములోనే మిరింకను స్థిరపడియున్న వారి పాట్నాలో ఆగస్టు 31 వ తేదిన అఖిలభారత కాంగ్రెసు ప్రధానకార్యదర్శియగు ఆచార్య కృపలాని గారు ... ఇట్లు చెప్పిరి.

"తెగలు హత్యలు చేయుటకైనను సిద్ధపడి వీరి ... పోరాడుటకు నిశ్చయించుకొన్నట్లు ... ఈ పోట్లాటలలో ప్రభుత్వ ... సహాయము ... మన ... ప్రతిష్ఠకులోపము ... [illegible] ... పరిష్కరించుటకై అవకాశమిచ్చును.

అత్మత్యాగము ... ఎక్కువ ... సాధ్యపడదు ఇంతవరకును నిజమైనదో (నిజమనియే నానమ్మకము) ఈపద్ధతిని లాభకరము ... [illegible]

సంస్థానప్రజలకు స్వాతంత్ర్యము

కారాదిపూర్యావు మేయరు ఉపన్యాసము

బెంగుళూరు నగర కాంగ్రెసు సంఘ ... ఆగస్టు 31 వ తేది సాయంకాలము ... కారాదిపూర్యావు మేయరుగారి ... బెంగుళూరు ... ఉపన్యసించుచు, ... బ్రిటిషిండియాకు స్వాతంత్ర్యము ... సంస్థానప్రజలకు కూడ స్వాతంత్ర్యము లభించగలదనియు చెప్పిరి. ... మైసూరు ... కాంగ్రెసు ... బెంగుళూరు ... కాంగ్రెసు ప్రతినిధులే సభ్యులుగ ... భారతదేశమందు ... [illegible]

మహాత్మునికి 23 లక్షల గజాల దారపు కానుక

గాంధిమహాత్ముని 73 వ జన్మదినోత్సవసందర్భమున వారికి 23 లక్షల గజాల ఖద్దరుదారము ను కానుకగా నిచ్చుటకై నాగపూరులో కాంగ్రెసువారలు ప్రయత్నించుచున్నారు.

౨౨వ ఆంధ్రమహాసభ— విశాఖపట్టణము

సన్నాహసంఘమువారి విజ్ఞప్తి

ఈసంవత్సరము ఆంధ్రమహాసభ అక్టోబరు 18, 19 తేదీలను విశాఖపట్టణమునజరుపుటకు నిశ్చయమైనది. సన్నాహసంఘమున సభ్యులుగా చేరుటకు విశాఖపట్టణము జిల్లా వారందరును అర్హులు.

రు 1లకు తక్కువగాని చందాయిచ్చువారు సాధారణసభ్యులు, రు 10 ... అభిమానులు, రు 25 ఇచ్చువారు పోషకులు, రు 100 అంతకంటె హెచ్చు యిచ్చువారు రాజపోషకులు, ప్రతినిధిరుసుము రు 2-0-0, ... [illegible]

మహాసభకు ప్రారంభకులుగా శ్రీభూపతిరాజు వెంకటపతిరాజు గారిని సన్నాహసంఘమువారు ఎన్నుకొనినారు.

ఆంధ్రోద్యమ ప్రబోధమునకును, ఆంధ్రవ్యక్తిత్వ ... ఇంతవరకు ఆంధ్రమహాసభ చేసిన సేవ, ఆంధ్రమహాజనులకు తెలియనిదికాదు ... [illegible] ... మహాసభాధ్యక్షుని యెన్నిక ... [illegible]

శ్రీకళా వెంకటరావుగారి విడుదల, మరల అరెస్టు

(స్వ—వి) మద్రాసు, సెప్టెంబరు 4:

శ్రీకళా వెంకటరావు M. L. A. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘకార్యదర్శిగారిని నిన్న ఉదయం బళ్ళారి జైలునుండి విడుదల చేసిన వెంటనే దేశరక్షణనిబంధనల సెక్షను (26) క్రింద డిటిన్యూగ నిర్బంధింపబడిరి. వారినినిన్న సాయంత్రం రైలులో వెల్లూరు జైలుకు తీసుకొనివెళ్ళినారు.

వీరినియిదివరలో సత్యాగ్రహము చేయుచున్న కారణముచే అరెస్టు చేయబడి మద్రాసు చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటుగారిచే ఆరుమాసములు శిక్ష విధింపబడియున్నారు. ఈశిక్షాకాలము ముగియుటచే నిన్న విడుదల ... డిటిన్యూగ తీసుకొనబడిరి.

బళ్ళారిజైలువద్ద వీరిఅరెస్టు సమయమున శ్రీమంతెన వెంకటరాజు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘఅధ్యక్షుడు, శ్రీఎచ్. సీతారామరెడ్డి (యం. యల్. ఏ.) ... [illegible]

... సత్యాగ్రహము ... వారు ... రు 2000 ... [illegible] ... ఈ రాష్ట్రములో ప్రస్తుతము ... 3,000 ... తెలియుచున్నది.

... సన్నాహసంఘ కార్యదర్శులు ... [illegible] ... "శ్రీ ... సన్నాహసంఘము ఆంధ్రమహాసభ, విశాఖపట్టణము" ... ఆంధ్రమహాసభకు ... ప్రార్థించుచున్నాము. సన్నాహసంఘాధ్యక్షులు

మద్దిపట్టాభిరామారెడ్డి

విశ్వభారతిని నిల్పుటకై మహాత్ముని విజ్ఞప్తి

"సర్వోదయ" అను పత్రికయొక్క సెప్టెంబరు సంచికలో గాంధిమహాత్ముడీ క్రిందివిధముగా వ్రాసినాడు:—

"గురుదేవుని ఆత్మ అమరము, వారు మృతజీవులు. గురుదేవుడు భారతదేశమూలంగా ప్రపంచమునకు సేవచేయుకోరిరి, ఆపనిలో నిచారు ... [illegible]

వారు పెట్టుకొన్న పని అపూర్వముగా నిలదినది— వారిభౌతికశరీరము లేదు. కాని వారిఆత్మ మనతో ... అమరము ... శాంతినికేతనము, ... గురుదేవుగారు ... విశ్వభారతి ... వారి జీవముతోనున్న ... శాంతినికేతనము, విశ్వభారతి ... వారి ఆత్మ, వారికై దీనబంధు ఆండ్రూసు గారు ... గురుదేవుడు ... మన ... సంస్థలను నిలుపుటయే వారికి నిజముగా చేసే ... గౌరవము, ... ఈసంస్థలను అవలోకించ మనుండగలరు.

సత్యాగ్రహము—గాంధిమహాత్ముని సంతృప్తి

కాంగ్రెసు ప్రధానకార్యదర్శియగు ఆచార్య జె.బి. కృపలానిగారిని 'అసోసియేటెడ్ ప్రెస్' విలేఖరి సందర్శించి అడుగగా వారు నిర్ణయించుకొన్న పద్ధతిప్రకారము జరుగుచున్న పోరాటము ఇప్పుడు ఈప్రపంచములో ఏదేని ఉన్నదనిఅడుగగా అది సత్యాగ్రహమేనని చెప్పిరి "దానిమూలపురుషుని అభిప్రాయము మాత్రమే నేను చెప్పగలను. ఆ నేను మైనలోపములున్నను సరిగా జరుగుచున్నప్రకారం వారికి సంతృప్తికరముగా నున్నది. ... విజయము ... నమ్మకము తోనున్నారు ... వారికి ... దేశముయొక్క భవిష్యత్తు బాగుండగలదని వారు ఆశతోనున్నారు" అని కృపలానిగారు చెప్పిరి. ఇటీవల ప్రభుత్వమువారు అరెస్టుచేయుటకంటె ఖైదీలవిడుదలయే ఎక్కువగానున్నది. మొట్టమొదట సత్యాగ్రహమునకు ... వారలు మాత్రమే ... ఖైదీలందరును ... [illegible]

గోలకొండ గ్రంథాలయము

"త్రిలిఙ్గ" రజతోత్సవసంచిక

ఆంధ్రము నభ్యసించినవారిలో "త్రిలిఙ్గ" పత్రికను గాని దానధిపతులను గాని యెరుగనివారుండరనుట అతిశయోక్తి కాదు. ఆంధ్రముఖ్యులు, సుప్రసిద్ధపండితులును, భాషోద్ధారకులును, త్రిలింగపత్రికా సంస్థాపకులును శ్రీ వావిళ్ల రామస్వామి శాస్త్రిగారు తమయనుపమాన భాషాభిమానమును వ్యక్తపరచుటకై తమ ముద్రణాలయద్వారా సంస్కృతాంధ్రభాషలకు చేసినసేవ నిరుపమానము—అట్టి భాషాసేవతోపాటు, ప్రజాసేవకూడ చేయదలంచి త్రిలింగపత్రికను తత్సాధనముగ నుపయోగించినారు. శ్రీ రామస్వామి శాస్త్రిగారియనంతరము వారిపుత్రులగు శ్రీ వేంకటేశ్వర శాస్త్రిగారు ఈరెండు సాధనములను చేపట్టి తమతండ్రిగారిసేవకు తీసిపోనట్టివిధమున సేవచేసినారు. అట్టి త్రిలిఙ్గపత్రికకు ౧౯౪౦ ఆగస్టు ౧౪. తేదీన త్రిలిఙ్గాభిమానులును, వేంకటేశ్వరశాస్త్రిగారి మిత్రబృందమును కలిసి రజతోత్సవము జరిపినారు దాని రజతోత్సవసంచిక మాకార్యాలయమునకు చేరినది.

ఇందు పలుప్రముఖులచే రజతోత్సవసందర్భమున పంపబడిన సందేశములు, ఆశీస్సులు, అభినందనములుండగలవు. ఇందు పలువురుపండితులచే వ్రాయబడిన, భాషా,సాహిత్య, విజ్ఞానాదివిషయములకు సంబంధించినవ్యాసములుండగలవు. వావిళ్ళ ముద్రణాలయము మున్నగువానిచిత్తరువులుండగలవు. దేశవార్తలు, కవితావిషయములుండగలవు. ఇది హృదయాకర్షకముగా నుండగలిగియున్నది. శ్రీ వేంకటేశ్వరశాస్త్రిగారు త్రిలిఙ్గపత్రికద్వారా చేసినదేశసేవను గమనించి, అభిమానులు వారికిని, త్రిలింగకును చేసిన యీరజతోత్సవరూపగౌరవమెంతయు ప్రశంసాపాత్రమైయున్నది. తదవసరమున శ్రీశాస్త్రిగారికి మాహార్దాభినందనము నర్పించుచున్నాము. ఈపత్రికామణి ఇట్లేయింకను స్వర్ణోత్సవములగాంచి వర్ధిల్లుగాకయని కోరుచున్నాము.

ఫిలిప్పైన్ ద్వీపాలు

వాటి విశేషాలు

రైల్వే వారి వారపత్రికలో ఫిలిప్పైన్ ద్వీపాలనుగురించి మంచిముచ్చటైన విషయాలను ప్రకటించినారు. వాటిని పాఠకులు తెలుసుకోవలెను.

మీరు ఏషియా పటాన్ని చూచితే తూర్పుదిక్కు పసిఫికుమహాసముద్రములో జపానుకు దక్షిణములో ఫిలిప్పైన్ దీవిగడ్డలు కనబడును. అందు చిన్నవి పెద్దవి కలిసి సుమారు ౭౦౦౦ఉన్నవి. అవి ౨లక్ష చదరపు మైళ్ళ మహాసముద్రములో అక్కడక్కడ గుంపుగా వ్యాపించియున్నవి—వీటిలో ౧౦౦దీవులవరకు ఒక మైలు వైశాల్యముకల గడ్డలుమాత్రమే. ఇంచుమించు ౫౦౦౦ గడ్డలు చిన్నవగుటచేత వాటికి పేర్లుకూడా ఏర్పాటుకాలేదు—తక్కిన ౨౦౦౦గడ్డలకే పేరులు కలిగినట్టివి—ఎన్నింటిలో రెండుమాత్రాలో పెద్దవి ఒకటి ఉత్తరంలో ఇంకొకటి దక్షిణంలో ఉన్నవి. ఉత్తరద్వీపంపేరు లూజాన్ దక్షిణద్వీపంపేరు మిండానావో. ఈ రెండున్ను ఒక్కొక్కటి హైద్రాబాదు రాష్ట్రమంతటివి—వీటిలో చాలాగుట్టలు అడవులున్నవి—ఈ ద్వీపాలలో ఉష్ణము విపరీతవర్షాలుండును. కొన్నింటిలో కొంతమంది ఈద్వీపాలలో విగ్రహారాధకులైన పూర్వనివాసులున్నారు—వీరిలో చాలామంది క్రైస్తవులుగా మారిపోయినారు—వీరు మలయాజాతివారు—పీనవక్షులవారు—బాలాపొట్టివారు—వీరిలోని ముఖ్యమైన జాతిని ఇఫుగో (Ifugao) అనియందురు, అక్కడ జంతువులు విశేషంగాలేవు. చేపలుసమృద్ధి—చేపలనుండి గుండీలుచేయుదురు. ఖనిజసంపద మాత్రము ముఖ్యవృత్తి, పత్తి, చెరుకు, రబ్బరు, వరిపంటలు, మామిడి, అరటి, కొబ్బరిపండ్లుసమృద్ధి— పొగాకు విస్తారము. పెంగలు బాగావృద్ధియగును. వాటిని గుడ్లుపెట్టే చోట్లకొండురు— అప్పటి పోగా కమండి సిగార్లుచేయుదురు— మనీలాసిగార్లు అని ప్రసిద్ధి—మనీలాద్వీపములోని సారమూడా ఓడలలోనికెక్కించు విదేశాలకంపుదురు— అప్పటప్పట స్పైను, పోర్చుగీసు, పెట్రోలుదొరకును—ప్రధాన ముఖ్యపట్టణం మనీలానగరం—ఇదిగొప్ప ఓడరేవు—ఈద్వీపాలన్నియు అమెరికావారి అధీనములోనివి—ఈయుద్ధభీతిచేత జపాను వీటిమీదమన్నులోకకి ఆక్రమించుకొంటుందా అమెరికా సంయుక్త రాష్ట్రప్రభుత్వము ఈద్వీపాలలో యుద్ధసామగ్రిని బాగా వృద్ధిచేసియుంచినారు—మనీలాలో వాయువిమానాలఆశ్రయం స్థాపించినారు. అందుచేత ఈ ఫిలిప్పైను దీవులు ఇప్పుడు ప్రాధాన్యత వహించుచున్నవి.

బీర్బల్ తెనుగువాడు

అక్బరుచక్రవర్తి ఆస్థానములో నౌరత్న (నవరత్న) అను తొమ్మిదిమంది కవులు పండితులుండిరి. విక్రమార్కుని నవరత్నముల అనుకరణముగా అక్బరు ఏర్పాటుచేసియుండెను. అందు బీర్బల్ (వీరబలు) అనుపేరుగలవారు ఒకరు "వీరబలు" వినోదములని తెలుగులో ఒక గ్రంథముకూడా వ్రాసినారు. బీరబలుగారు హాస్యములో అతిశయించినవారు మన తెనాలిరామలింగని వంటివారు. అందుచేత అక్బరుకు అతడంటేచాలా ప్రేమ. బీరబలుడు క్రీ. శ. ౧౫౨౮ లో జన్మించినాడు, గోదావరిజిల్లాలోని ఒక గ్రామములో ఒక ఆంధ్రబ్రాహ్మణకుటుంబములో జన్మించెను. అతడుఢిల్లీకివెళ్లి ఆస్థానములో చేరిన త్వరలోనే అక్బరు విశ్వాసపాత్రుడగు మంత్రుడయ్యెను. అక్బరుఅతనికి "రాజా" "కవిరాయ" అను బిరుదాలిచ్చెను. బీరబలుడే అక్బరుకు సూర్యనమస్కారాలు నేర్పించెను. అక్బరు క్రొత్తగా స్థాపించిన "దీనె ఇలాహీ" అనుమతమును బీరబలుడు అంగీకరించెను. క్రీ. శ. ౧౫౮౬లో అతడు సైన్యాధిపతియై పఠానులతో యూసఫ్ జై అనుపఠానువర్గముతో అక్బరుతరఫున యుద్ధముచేసి అందేచనిపోయెను. అక్బరు చాలాకాలమువరకు అతనిమృతికై విలపించెను,

(హిందూ ౩౧ ఆగస్టు ౧౯౪౧ నాటి పత్రికనుండి)

ప్రకటించబడని వ్రాతలు

ఈ క్రిందివిషయములనుగురించి వ్రాసి పంపిన వ్రాతలను ప్రకటించజాలనందుకు మేము విచారపడుచున్నాము—

౧—నిజాంరాష్ట్ర ప్రజలకు అనావృష్టిచే కలిగిన బాధ(వ్రాసినది సరిగా తెలియుటలేదు).

౨—వరంగల్లులో విద్యాప్రగతి (ఆంధ్రవాఙ్మయసేవాసమితిపక్షమున దోషారోపణములిదివరకే ప్రకటించబడెను, ఇక ఇటువంటి వ్యక్తివిమర్శలకు అవకాశమియ్యజాలము)

౩—లోకముక్కుటెక్కు—ఫలితము (సరిగా వ్రాసినవిషయముకాదు).

౪—సనాతనధర్మ మహాసభ కార్యదర్శిగారికి మహాసభాధ్యక్షులవ్యక్తిగతవిమర్శయున్నది).

౫—మతమును రాజకీయములనుండి విడదీయుట(వ్యాసము మంచిగాలేదు).

౬—సర్వసాగరములో మద్యపాననిరోధక సంఘము(వ్రాసినవారి సంతకములేదు).

౭—వింగరాయపాలెము— మద్యపానాదులు గాలిపోరా (వ్రాసినవారి సంతకము (విలాసము తెలపలేదు)

౮— వనపర్తి సంస్థానములోని శ్రీరంగాపేట తహశీల్దారును మెచ్చుకొనుట—(ఇటువంటిసంగతులను పత్రికలో వేయుట అంత సమ్మతముకాదు).

౯— రవీంద్రునిమూర్తి వ్యాసము(సరిగా వ్రాయలేదు)

౧౦—ఖమ్మంతాలూకాలో భూదానమందు పార్టీలు చేయుట (ఇదిఒకవ్యక్తిపై ఆక్షేపణగానున్నది.)

౧౧—నల్లగొండజిల్లాలో గోప్యగ్రామములో ఒకవ్యక్తినిగురించినకథ (వ్రాసినవారిసంతకము,విలాసము తెలుపలేదు).

౧౨—అస్పృశ్యతగూర్చినచర్చ(వ్యాసము సరిగాలేదు).

౧౩—అయ్యవారిపల్లె మంగలిపేరు— (ఈగ్రామం ఏతాలూకాలోనిదో, జిల్లాలోనిదో తెల్పలేదు. వ్రాసినవారిసంతకము,విలాసము తెల్పలేదు),

౧౪—శ్రీపెద్ద శ్రీకృష్ణ జయంత్యుత్సవచర్య—సమయముమించినతర్వాత వచ్చినవ్యాసము—

౧౫—నల్లగొండతాలూకా, ఆయిటిపాముల గ్రామములో రెండుతోకలు, నాల్గు పాదములతో పిల్ల (వ్రాసినవారిసంతకము, విలాసము సరిగా వ్రాయలేదు—)

౧౬—రాయపర్తినుండి ఒకరు వ్రాసిన కృష్ణజయంతినిర్ణయము— (కొంతమించినతర్వాతవచ్చినది)

౧౭—పెనికెరాల జాగీరునుండి వచ్చినకొత్తకోటపరిస్థితియనువార్త—(ఇది మానవత్వమునకు వ్యతిరేకముగానున్నది.)

౧౮—మహబూబునగరంలో కృష్ణజయంత్యుత్సవము—(విశేషములేదు—)

౧౯ ధన్వాడలో కృష్ణజయంత్యుత్సవపత్రిక—(విశేషములేదు.)

౧ సం॥రము చందా
౬ రూపాయలు
౬ నెలలకు
౩ రూపాయలు
(బ్రిటిషిండియాలో)
సంచి చందా
౨-౪-౦ శేర్లు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

THE ONLY
POPULAR PAPER
THAT REACHES
the masses
In the Dominions
BEST MEDIUM
for
Advertisement.

Volume 16 | **Hyderabad-Dn** | **Monday 8th September 1941** | **Number 36**

మొదటిపేజీ తరువాయి

ఐరలో తాయిలాండునుండిపోయిన ౧౭౫ పౌనుల అప్పుడిగిరుచున్నారు. అందుకు తాయిలాండువారు ౧౦౫ శతమునట్టువులు జపానుకు కావలెనని కోరుచున్నారు- ఇదియిట్లుండగా తాయిలాండువారు జపానునుండి ౨,౫౦౦౦౦ పౌనుల బంగారము గొనుటకు అంగీకరించినట్లు తాయిలాండువారు ప్రకటించినారు. సువర్ణవిక్రయముచే జపానువారికి [illegible] తాయిలాండువారి [illegible] తాయిలాండు [illegible] ఇండో చైనా [illegible] హద్దువద్ద ఒకచోట జపానువారు కొందరితోండరగా ఒక విమానాశ్రయమును నిర్మించుచున్నారు. [illegible] సరిహద్దు నానుకొని ఉండే ఒక తాయిలాండులోని రాష్ట్రమందు ఇటీవల ౫౦౦మంది జపానీయుల ఇండ్లు, దుకాణములు నిర్మితమాయెనట.

[illegible] మీద మలయా వైపు జపాను ఏదో [illegible] పెట్టబోవుచున్నట్లు కనిపించుచున్నది.

చైనా, జపానులయుద్ధము

జపానువిమానాలు ఆగస్టు ౨౨,౨౩,౨౪వ తేదీలలో చైనాప్రధాననగరము చంకింగుపైన [illegible] చైనాలోని [illegible] రాష్ట్రి ప్రధానపట్టణము పైన బాంబులువేసినవి.

చైనావారిసేనలు ఉన్నట్లుండి కాంటన్ పైపున సముద్రమువైపునకై పోయి [illegible] రాష్ట్రములో జపానుసేనలపైబడి పోరాడిరి, కౌంటను పట్టణము [illegible] యూనాను, ఫూకాంగు పట్టణాలలో జపానీయులు నిర్మించుచుండిన మార్గము ను ధ్వంసముగావించిరి. కాని తామువట్టుకొన్న పట్టణాలలో తమసేనలనుంచటం చైనాసేన యొక్క ప్రతినిధి ఆగస్టు ౨౫వ తేదిన పత్రికల విలేఖరులకు చెప్పినాడు. కొన్నిచోట్లచైనాసేనలు జపానువారియుద్ధసామగ్రిని, వంతెనలను నాశనము చేసినవట.

చైనాలోని [illegible] అంతర్జాతీయపరి [illegible] నిర్ణయించబడినప్రదేశమందు ఇతరరాజ్యముల ప్రదేశములను జపానువారాక్రమించవలెనని [illegible] ఒకజపానుఅధికారప్రతినిధి [illegible] ఆగస్టు ౨౭వ తేదిన ప్రకటించినాడు.

అమెరికావారు చైనాకుచేయవలసిన యుద్ధ సంబంధమైన సైనికసంబంధమైన సహాయమును [illegible] నిర్ణయించుటకు [illegible] చైనాకుకొందరు [illegible] రూజ్వెల్టుగారు నియమించినారు.

జపానువారి విమానబలము చాలదుర్బలముగ నుండి బ్రిటిషువారును, అమెరికావారును, రష్యావారును కలిసి ౨౦౦౦ విమానములు [illegible] సముద్రమందు ఉండినచో జపానులొంగక తీరదని ఒక చైనాపత్రిక వెలువరించినది-

తాయిలాండు కాదనుట

జపానువారు తాయిలాండుపై ఒత్తిడిచేయుచున్నారని వచ్చినవార్తలను తాయిలాండు అధికారులు ఖండించినట్లు [illegible] తెలియవచ్చినది

చైనాలోకి ఫ్రెంచిసేనల ప్రవేశము

ఆగస్టు౨౫వ తేదిన ఇండోచైనానుండి ౧౨౦౦ ది ఫ్రెంచి సైనికులు చైనాసరిహద్దుదాటి చైనాలోప్రవేశించి ఒక చైనాపట్టణములోని [illegible] కోట్లను పాడుచేసిరి- ఇంకను ఫ్రెంచిసేనలు వచ్చి ఆపట్టణముపై పడుచున్నవి- చైనాప్రభుత్వమువారు ఈ అన్యాయమునాపుటకై ఇండోచైనా అధికారులకు వ్రాసికొన్నారు.

ఇరాను ఆక్రమణము

ఇరానులో ఉత్తరమునుండివచ్చుచుండిన రష్యాసేనలును, దక్షిణమునుండి ఉత్తరంగాపోవుచుండిన బ్రిటిషుసేనలును ఆగస్టు౨౯వ తేదిన ఇరానుప్రధాననగరము టెహరాను [illegible] దూరమునయుండు [illegible] అనుచోట కలిసికొన్నవి. కాస్పియన్ సముద్రప్రాంతము లోను ఉభయసేనలుకలిసినవి. ౩౦వతేదీనాటికి ఇరానువారిసేనలు ప్రభుత్వాజ్ఞానుసారము అంతటను ప్రతిఘటనమాపినవి- అందుచే బ్రిటిషుసేనలు వేగముగా తెమ్పుచూడినచోట్ల [illegible] నదిమీద అరాబ్ [illegible] అగస్టు ౨౭వ తేదిన [illegible] పారశీకసముద్రంలో చేరినవి-

ఇరానుకెక్కిల్లో ఉభయసేనలకును వశమైనముఖ్యస్థానాలను తెలుపుదను- కాస్పియను, చాలముఖ్యమైన కస్వానమును పైకెక్కినను, బ్రిటిషువారిచేతాక్రమింపబడినవి- మెస్రానాదారు, [illegible], [illegible], కాస్పియన్ సముద్రప్రాంతములను కొందరాజాండర్ [illegible], కాజ్విన్, [illegible], [illegible], టెహరాన్ ఇవిరష్యావారికిచిక్కినవి- టెహరానుమీదుగా బాదర్షాకుపోవు రైలుమార్గమును, కాస్పియను సముద్రమువరకునియుండు ఇరాను ప్రాంతమంతయును రష్యావారివశమాయెను-

ఇప్పుడు టెహరాను నగరములో పరిపాలన ము సైనికులపరము చేయబడినది, పత్రికలపై నిర్బంధములు పెట్టబడినవి- ఇవి ఆగస్టుచివరనుండి అమలులోనికివచ్చినవి-

బ్రిటిషు, రష్యాప్రభుత్వముల ప్రతినిధులు ఇరానుప్రభుత్వమునకు రాజీషరతులను సెప్టెంబరు ౧వ తేదిన తెలియజేసినారు, ఇరానులో పైబడి భాగమందు పెట్రోలుప్రాంతమొకటి, టెహరానుమీదుగా పోవురైలుమార్గము కాస్పియను సముద్రతీరమున అతనుకుపోవు ఉండేభాగ మొకటి, టెహరాను ది రష్యాలోకాకసస్ నకుపోవు రైలుకాటకు ట్రాఫిక్ ఉండుభాగము ఇట్లుఇరానుయొక్క కీలకభాగాలను గావించి రష్యా, బ్రిటనుసేనలు ఆక్రమించవచ్చునని కొందరు అనుచున్నారు-

ఈ రాజీషరతులవిషయమై బ్రిటిషువిదేశాంగమంత్రి ఈడన్ గారు, ఇంగ్లాండులో ఒకచోట ఆగస్టు౩౦వ తేదిన ఉపన్యసించుచు, ఇరానులో అంగుళం భూభాగమునైనను వశపరచుకోవలెనని బ్రిటిషువారికిగాని, రష్యావారికిగాని ఉద్దేశ్యము లేదనియు, ఇరానులో తమసేనలను ఉంచవలసిన అవసరము తీరినవెంటనే వాటిని అక్కడినుండి తొలగించెదమనియు చెప్పిరి.

ఇరానులో అక్కడక్కడనుండిన జర్మనులు బ్రిటిషు, రష్యాసేనలువచ్చుచున్నవని తెలిసి ఎక్కడివారక్కడ చెల్లాచెదరుగ పారిపోయినారు-కొందరుటర్కీకిని, మరికొందరు ఇండియా ఆఫ్గనిస్థానములకును, మరికొందరు ఇరానుప్రధాననగరములో జర్మనుగాయబారి కార్యాలయముకి ని పారిపోయినారు.

టర్కీ సరిహద్దులలో ఇటలీ జర్మనీల సేనలు

టర్కీదేశముయొక్క సరిహద్దులలో ఇటాలీయసేనలును, జర్మను సేనలును చేర్చబడియున్నట్లును, ఇప్పుడు రడివిజనుల జర్మనుసేనయున్నట్లును, [illegible] వారిని [illegible] జర్మనులు [illegible] ఇదవిధము టర్కీపైదాడి [illegible] జర్మనులు [illegible] యత్నమైనట్లు రష్యాలోని కొన్నిపత్రికలలో వ్రాయబడినది

గణేశోత్సవములో కత్తిసాము

హైదరాబాదు(దక్కన్)నగరమందుపోయిన మొహరము౨౪వ తేది రాత్రి నారాయణగూడ, హైనగూడ, సుల్తానుబజారు, కాచిగూడ, ఈసామియాబజారు గౌలిగూడ, మున్నగుచోట్ల నుండి గణపతులఊరేగింపు సాయంకాలమునుండి రాత్రి [illegible] వరకు కన్నులపండువుగా నుండెను. మధ్యమధ్య బాలబాలికల కత్తిసాము ప్రదర్శనములు గణపతులనుంచు జరిగెను ఊరేగింపుబడిచాపడినుండి [illegible] ఎవరి మార్గమున వారు పోయిరి

పింగిలి ప్రతాపరెడ్డిగారి వధ

వరంగల్ జిల్లాలో విఖ్యాతులును గొప్ప పేరున్నకన్న ధనికులును పింగిలి కోదండరామారెడ్డి గారితమ్ములును అయిన పింగిలి ప్రతాపరెడ్డిగారిని సరిపడనివారు ౫-౬మందికలిసి గొడ్డండ్లతో నరికి చంపివేసినారనియు ఈఘోరము ౧౮-౮-౪౧ న వారి స్వగ్రామమున జరిగినదనియు తెలిసినది- వివరములు యింకను తెలియరాలేదు.

బాలికల ఉన్నత పాఠశాల

నారాయణగూడెం, హైదరాబాదు- దక్కన్

గణానవోత్సవసందర్భములో గొల్లకిటీ స్త్రీల సభ ౨౧-౮-౪౧వ తేదినాడు పై పబ్లికు శ్రీమతి బూర్గుల అనంతలక్ష్మీదేవిగారి అధ్యక్షతలో జరిగెను సైసభాకార్యవర్గమువారు బాలికల ఉన్నతపాఠశాల (నారాయణగూడెము హైద.) విద్యార్థులను ప్రోత్సహించుటకు మోటారు బస్సునుదెచ్చి గైడ్సుగానున్నవారిని ఇతరవిద్యార్థినులనుకూడ తీసుకొని వెళ్ళిరి- వెంట ఒకరిద్దరు ఉపాధ్యాయినులు వెళ్ళిరి- వెళ్ళిన విద్యార్థినులలో శ్రీమతి. వై- సీతాదేవి స్త్రీ ధర్మములనుగురించి, కే-యశోద సంఘ దురాచారములనుగురించి, కే మహాలక్ష్మి అస్పృశ్యతనుగురించ, చక్కగా నుపన్యసించిరని తెలియుచున్నది- ఇట్టిసదవకాశమును మా విద్యార్థినులకు కలుగజేసినందులకు సైకార్య వర్గమువారికెంతయును కృతజ్ఞతా ధన్యవాదములు.

ఇట్లు, ప్రిన్సిపాల్-

మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు

సుప్రసిద్ధ పండితులును బహుగ్రంథకర్తలును అయిన మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు గతవారము మూడుదినాలు సికింద్రాబాదులో ఉపన్యాసాలిచ్చిరి, వారికిపీఠలకే నష్టిపూర్తి ఉత్సవమైయుండెను. వారు ఆంధ్రయూనివర్సిటీ కళాశాలలో ఉపాధ్యాయులుగానున్నారు. ఆంధ్ర ఉపాధ్యాయపండిత పరిషత్తునుఏర్పాటుచేసి ఆనాదరణకు పాల్పడిన తెలుగుపండితుల స్థితినభివృద్ధిచేయుటకు బాగాకృషిచేసినారు. తత్ఫలితము గామద్రాసు మండలములో పండితుల జీతము హెచ్చుచేయబడినవి.

శ్రీశాస్త్రిగారు గతసోమవారమునాడు హైద్రాబాదు శ్రీకృష్ణదేవరాయల గ్రంథాలయము లో పింగళిసూరన్న కళాపూర్ణోదయమునుగురించియుపన్యసించిరి, సురవరము ప్రతాపరెడ్డిగారు అధ్యక్షతవహించిరి. శాస్త్రిగారు సూరన్న కవిత లో విశిష్టతను సోదాహరణముగా వ్యక్తపరిచి అతని కవితఉత్తమోత్తమమైనదని నిరూపించిరి. రెండుగంటలవరకు మాట్లాడిరి.

మంగళవారమునాడు శాస్త్రిగారు స్వస్థానానికివెళ్ళిరి, హైద్రాబాదురాష్ట్రములోను తమ పండితపరిషత్తు శాఖను ఏర్పాటుచేయుచున్నారని తెలియవచ్చుచున్నది.

సికింద్రాబాదు సీటీసన్న

సికింద్రాబాదులో ౧౦౦౦గ్యాలన్లకళ్ళుఅకా అపన్న తీసుకొనుచుండిరి- ఇకముందు ౧-౨-౬ తీసుకొందురు- సికింద్రాబాదులో కల్తీకల్లు చాలాహెచ్చుగ అమ్ముచున్నారనియు దాన్ని నిరోధించవలెననియు సాల్వేషనుఆర్మీ కంటోన్మెంటు బోర్డులో చర్చకురాగా అరోగ్యాధికారి యీవిషయములో విచారణచేసి నివేదికనుప్రవేశపెట్టవలెనని తీర్మానించిరి

నోముస్లిం వకీలుముస్లిములకు ఉచితం

శ్యాములాల్ అనుపేరుగలవాడు ఇటీవల ముస్లింఅయినాడు. అతనిమారినపేరు కరణము మహమ్మద్ పీరాజిల్ హక్ సాహెబ్ ఇస్లాహా! అతడు ఇస్లాంమతస్వీకారంచేసిన ఆనందములో ఒకసంవత్సరంపాటు బీదముసల్మానులకు గాను ఉచితంగా వకాలత్ చేస్తానని శపథంచేసినాడు

ప్రజా విద్యా మహాసభ

ఇటీవల ప్రభుత్వమువారు ౫ఏండ్లలో విద్య నంతయును ఉర్దూమయముచేయుటకై కావించిన ఆజ్ఞలనుగురించి సైప్రజావిద్యామహాసభా కార్యకర్తలు ఉర్దూమాతృభాషకానివారికి అందులో బాలికలకుఏవిధముగా నష్టకష్టాలున్నవో అవిషయమునుగురించి ఒకనివేదికను సిద్ధముచేసి వారనియు ఇంతలో ప్రభుత్వమువారికి పంపుచున్నారనియు తెలియవచ్చుచున్నది-

సర్ హాఖీల్ జంగుగారు

నవాబ్ సర్ ఆఖీల్ జంగుబహద్దరు మంత్రిగారి ఉద్యోగకాలము మరొకసంవత్సరమువరకు పొడిగించబడినదని తెలియవచ్చుచున్నది.

కొలనుపాక సభ ఆగిపోయింది

కొలనుపాకలో గతగురువారము మితహీన సభజరుగుచుండెను-కాని ఏమి కారణముచేతనో రేపోమాపో ఆసభవాయిదాచేయబడినది.

పెంషీను సామానులు

ఎవరైనా పెంషీనులసామానులు ఎగుమతి లేక దిగుమతి చేయదలచుకొన్నట్లయిన వారికి సంబంధించిననియమాలకై ౨౫ఆమడ్డాద గవర్నమెంటు జరీదాలో చూడగలరు-అనియుమునుకుప్రతిక్షోక్ష్ రీలరోముకయును బాయిజర్లరోముకయును ఇట్టి స్వస్థలక స్వరీలోకూడా లభించును.

సికింద్రాబాదు అప్పగింత

సికింద్రాబాదు సెప్టెంబరు౧౫వ తేది ప్రాంతము లో హైద్రాబాదుప్రభుత్వానికి అప్పగించనున్నారని వదంతులు బయలుదేరినవి

సిగరెట్ల యంత్రాలయము

హైద్రాబాదు నగరములో సిగరెట్లుపెట్టుబడితో ఏదోగొప్పయంత్రాలయమును స్థాపించనున్నారని రయ్యతుపత్రికలో వ్రాసినారు-